జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :229 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 30 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

**ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...**

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి...

**గోడకూలి ఎనిమిది మంది భక్తులు మృతి**

**సింహాచలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో రూ.300 టికెట్ క్యూలైన్‌పై గోడకూలింది. ఈ ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు.**

సింహాచలం: విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. దీంతో శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆరు మృతదేహాలను విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. మరో రెండు మృతదేహాలను శిథిలాల కింద గుర్తించారు.



# పాకిస్థాన్‌పై ప్రేమ ఎక్కువైతే అక్కడికే వెళ్లిపోండి

**'కశ్మీర్‌లో పర్యాటకుల్ని ఉగ్రవాదులు అతి క్రూరంగా కాల్చి చంపారు. హిందువా.. ముస్లిమా.. అని అడిగి మరీ తూటాలు దింపారు. స్వయంగా బాధితులే ఈ విషయం చెబుతోంటే దేశంలోనే ఉంటూ కొందరు అలా జరగలేదంటున్నారు.**

**కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోం**

**ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతా ఏకమవ్వాలి**

**ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపు**



అమరావతి: 'కశ్మీర్‌లో పర్యాటకుల్ని ఉగ్రవాదులు అతి క్రూరంగా కాల్చి చంపారు. హిందువా.. ముస్లిమా.. అని అడిగి మరీ తూటాలు దింపారు. స్వయంగా బాధితులే ఈ విషయం చెబుతోంటే దేశంలోనే ఉంటూ కొందరు అలా జరగలేదంటున్నారు. భారతదేశంలో ఉంటూనే సూడో సెక్యులరిస్టులు పాకిస్థాన్‌పై ప్రేమ చూపిస్తున్నారు. అలాంటి వాళ్లు ఈ దేశాన్ని వదిలి పాకిస్థాన్‌కు వెళ్లిపోండి' అని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీలు ఇలా మాట్లాడుతున్నారని.. వారిలో దక్షిణాది నాయకులూ ఉన్నారన్నారు. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా అంతా ఏకమై దేశ నాయకత్వానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం పహల్గాం మృతులకు సంతాప సభ నిర్వహించారు. మృతుల్లో జనసేన క్రియాశీల కార్యకర్త మధుసూదన్‌రావు ఉండటంతో ఆయన కుటుంబానికి పవన్ కల్యాణ్ రూ.50 లక్షలు పార్టీ తరపున విరాళం ప్రకటించారు.

**మనం భద్రంగా ఉన్నామనుకోలేం**

'ఎక్కడో కశ్మీర్‌లో జరిగింది కదా మనకేంటి అనుకోకూడదు. హైదరాబాద్ గోకుల్ చాట్‌కు వెళ్లిన వారు ఉగ్రదాడిలో చనిపోయారు. లుంబినీ పార్కులో సేద తీరేందుకు వెళ్లినవారూ ప్రాణాలు విడిచారు. ఉగ్రవాద పంజా అందరిపైనా ఉంటుంది. సరిహద్దుల్లో ఏం జరిగినా ఆ ప్రకంపనలు దేశమంతటా ఉంటాయి. సరిహద్దుల నిర్వహణ చాలా క్లిష్టమైన పని. మన పొలం గట్టు జరిపారంటేనే పోరాడతాం. అలాంటిది దేశ సరిహద్దులు దాటి వచ్చి ఇలా చేస్తే ఊరుకోవాలా? కశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమే. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఉండాలంటే అంతా ఏకమై ప్రధానికి అండగా నిలవాలి' అని పవన్ కల్యాణ్ అన్నారు.



2లో..

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు**

**చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి**

**అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి**

మిస్‌వరల్డ్ - 2025 పోటీల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లను అధికారులు సీఎంకు వివరించారు. మే 10న పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. అతిథులకు, పోటీల్లో పాల్గొంటున్నవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎయిర్‌పోర్టు, హోటళ్లు, చారిత్రక కట్టడాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉండాలన్నారు. అతిథులు పర్యాటక ప్రాంతాలు సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగర సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



2లో..

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

**కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు**

**ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీష రావు**



2లో..

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

**మరోమారు అధికారులతో పరిశీలించిన నారాయణ**

# రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

**చంద్రబాబుతో బిజెపి నేతల మర్యాదపూర్వకభేటీ**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నేత పాకా వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు.. ఏపీ శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. తదితర ఇతర నేతలు పాల్గొన్నారు.. నామినేషన్ వేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూటమి రాజ్యసభ అభ్యర్థి పాకా సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు... బీజేపీతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎంకు వివరించారు.. కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య చర్చ జరిగింది.. ఈ సమావేశంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో.. ఏపీ నుంచి రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది.. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇవాళ్టితో నామినేషన్ దాఖలు గడువు ముగియనుంది.. ఇక, టీ-డీపీ, జనసేన, బీజేపీ కూటమి నుంచి రాజ్యసభ బరిలో నిలిచేది ఎవరు? అనే చర్చ సాగుతోన్న తరుణంలో.. టీ-డీపీ-జనసేన.. బీజేపీకి ఆ స్థానాన్ని వదిలేసింది.. దీంతో.. పార్టీతో సుదీర్ఘ కాలం పనిచేస్తూ వస్తున్న పాకా వెంకట సత్యనారాయణను బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించడం.. ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిపోయాయి.. 1980 నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, భీమవరం మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొంది, ఓబీసీ సంఘాల నాయకుడిగా బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు-పడుతూ, రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పాక వెంకట సత్యనారాయణ ఎన్నిక లాంఛనమే కానుంది..

# చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

**చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు**

**జిల్లా పార్టీలో మీరే సర్వస్వం..గెలుపు బాధ్యతా మీదే**

**పార్టీ జిల్లా అధ్యక్షులతో భేటీలో జగన్ దిశానిర్దేశం**



అమరావతి:జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు.. అని వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ అన్నారు.అంతే కాదు జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత కూడా మీదే అంటూ జిల్లా అధ్యక్షులపై కీలక బాధ్యతలు మోపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన జగన్.. పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ.. కీలక సూచనలు చేశారు.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది.. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు.. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది.. మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు.. అయితే, రైతుల తరపున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి.. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి అని సూచించారు.. సాధారణంగా రెండు, మూడు సంవత్సరాలు అయితే కానీ.. ప్రభుత్వంపై వ్యతిరేకత బయటకు కనిపించదు.. కానీ, ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంమీద వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందన్నారు వైఎస్ జగన్.. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ- నిర్మాణం పూర్తిచేయాలి.. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటు-ంది. అందరం కలిసికట్టు-గా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది.. ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాల కోసం మీరు ఎదురు చూడొద్దు.. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలని స్పష్టం చేశారు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే.. ప్రజలకు అండగా మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది. దీని ద్వారానే మీ పనితీరు బయటపడుతోందన్నారు జగన్.. ఇక, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మన్ననలు పొందాల్సిన బాధ్యత మీదన్నారు జగన్.. సమాజంలో గొంతులేని వారికి బాసటగా నిలిచేది వైసీపీయే.. ప్రతి సమస్యలోనూ బాధితులకు తోడుగా నిలిచేది వైసీపీయేనన్న జగన్.. మే నెలలోపు మండల కమిటీ-లు పూర్తిచేయాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ



పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



వరంగల్: ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు.

అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి

బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు



అమరావతి: ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగేమంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు- మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటుందని మంత్రి అన్నారు.

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

## పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ:దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే..

వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

## పర్యాటకరంగంలో బలమైనపునాది వేశా

హైదరాబాద్:ఇటీవల బదిలీ వేటుకు గురైన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్ చేశారు. భగవద్గీతలోని 'కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన' శ్లోకంతో ప్రారంభించి.. 'పర్యాటకంలో 4 నెలలు పనిచేశా. నా వంతు కృషి చేశాను!. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 25-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాను. ఇది రాష్ట్రానికి మొదటిసారి. నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశను చూపేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఒక బలమైన పునాదిని సృష్టిస్తుంది. పర్యాటక శాఖ పని శైలిని పునరుద్ధరించాను. జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నించాను. లాజిస్టిక్స్ అండ్ ప్రణాళికకు పునాది వేశాను. ప్రపంచవ్యాప్త కార్యక్రమం కోసం.. ఇది ఖచ్చితంగా మరిన్నింటికి తలుపులు తెరుస్తుంది' అని స్మితా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, ప్రస్తుతం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్ పై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు-వేసింది. ఆమెను ఫైనాన్స్ కమిషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

హైదరాబాద్: కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు.

కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో

మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

# నేడు విజయవాడకు సిఎం రేవంత్

హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి..

కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు




హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీలను అత్యంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

హైదరాబాద్: పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు ఇంటిలిజెన్స్ హెచ్చరికలు



న్యూఢిల్లీ జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది.పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు.

# ఘనంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు

## పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, కూటమి నాయకులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 29 :**



మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో అమ్మ వృద్ధుల ఆశ్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లావు శ్రీకృష్ణదేవరాయులు సోషల్ మీడియా తరపున సభ్యులైన, వాల్మీకి నరసింహా, పూర్ణయ్య, ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వున్నం చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ డాక్టర్ వున్నం నాగ మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి లావు శ్రీకృష్ణదేవరాయలు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వయంగా తన చేతుల మీదుగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జనరావు మాట్లాడుతూ, పార్లమెంట్ సభ్యుల పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, హంగు ఆర్భాటాలకు పోకుండా, పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగేలా చూడాలని, చెప్పిన మాట ప్రకారం మంగళవారం జన్మదిన వేడుకలు సందర్భంగా పిడుగురాళ్ల లోని అన్న క్యాంటీన్ లో, పిన్నెల్లి గ్రామంలోని అమ్మ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ, మీ వృద్ధుల ఆశీస్సులు శ్రీకృష్ణదేవరాయలు కి ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గుదే సతీష్, మద్దాలి సుబ్బయ్య, సోషల్ మీడియా టీం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ, సంజీవరాయ, మరియు భీమలింగేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం సమీపంలో గల వెల్లాల పుణ్యక్షేత్రం నందు శ్రీ చెన్నకేశవ, సంజీవరాయ, మరియు భీమలింగేశ్వర స్వాముల యొక్క బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వచ్చేనెల మే 8వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. 9వ తేదీ శుక్రవారం కళ్యాణోత్సవం, 11 వ తేది హనుమంతోత్సవం, 14 వ తేదీ రథోత్సవం నిర్వహించబడుతుందని 12 వ తేది సోమవారం రాత్రి 08 గంటలకు నటరాజ కళాక్షేత్రం ప్రొద్దుటూరు వారిచే సాంస్కృతిక నృత్య ప్రదర్శన నిర్వహించబడుతుందని కార్యనిర్వహణాధికారి కే వెంకటరమణ తెలియజేశారు. భక్తాదులందరూ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.

# మూన్ లైట్ మూవీ తొందరలో నే మీ ముందుకు వస్తుంది

**ఉదయం న్యూస్**




ఇవాళ హైదరాబాద్ లో ప్రొడసూర్ ఖాదర్ భాష బూరుగుల డైరెక్టర్ వెంకట్ కెమెరా మెన్ సుబ్బు

జబర్దస్త్ అప్పారావు గారికి కలసి మిస్టర్ డి కథ వివరిచి సినిమాలో ఒక పాత్ర ఇవ్వడం జరిగింది

అందుగ్గాను మిస్టర్ డి అనే కథ చిత్రం చాలా కొత్తగా ఉంది ఇంతకు ముందు ఎప్పుడూ ఇలాంటి స్టోరీ రాలేదని అప్పారావు గారు తన భావనని వ్యక్తం చేశారు తనకు ఈ సినిమాలో ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రొడ్యూసర్ గారికి వెంకట గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బీసీ ఇందిరమ్మ...



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 29, (ఉదయంన్యూస్):**

బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో కుమ్మరి సావిత్రి, రామ మద్దిలేటి గార్ల ఏకైక పుత్రిక లక్ష్మీ మౌనిక పెళ్లి ముహూర్తపు వేడుకలో ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ మంగళవారం నాడు పాల్గొని కొత్త పెళ్లి కుమార్తెను బి. సి .ఇందిరమ్మ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అవుకు టిడిపి మండల కన్వీనర్ ఐ వి. ఉగ్రసేనారెడ్డి, భాస్కర్ రెడ్డి ఇంకా తదితర గ్రామస్తులు పాల్గొన్నారు .

# రెండు కార్లు ఎదురెదురుగా ఢీ ఒకరు మృతి..పలువురికి గాయాలు

భద్రాచలం:రెండు కార్లు ఎదురెదురుగా అతి వేగంతో ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి గాయాలు కాగా వారిలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..దక్షిణ కొరియా నుండి ఇండియా పర్యటనలో భాగంగా భద్రాచలం పరిసర ప్రాంతాలు సందర్శించేందుకు ముగ్గురు వ్యక్తులు ఒక గైడును వెంట బెట్టు-కొని కారులో భద్రాచలంనకు బయలుదేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలానికి చెందిన వానపాకుల సాంబశివరావు హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తూ, నాలుగు రోజుల క్రితం బూర్గంపాడు మండలం, వేలేరులోని తమ బంధువుల ఇంట శుభకార్యానికి వచ్చాడు. అనంతరం తన భార్య శ్రీలత, మరదలు సంధ్య లతో కలిసి కారులో హైదరాబాద్ బయలుదేరాడు. అదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన వినోభానగర్ సమీపంలో రెండు కార్లు అతివేగంతో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీంతో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. రెండు కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్‌లు అందించిన సమాచారం మేరకు 108 వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి గాయపడిన దక్షిణ కొరియా వాసులు ఖమ్మంలోని సురక్ష హాస్పిటల్‌లో తక్షణ వైద్యం పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన వానపాకుల సాంబశివరావు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# పిడుగురాళ్ల పట్టణ టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సమావేశం

## ది పల్నాడు త్రీ వీలర్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## ప్రభుత్వపరంగా సహాయం అందిస్తామని కూటమి నాయకులు హామీ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 29**



: గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ టి ఎన్ టి యు సి అధ్యక్షులు యరగాని వెంకట్ లడ్డు ఆధ్వర్యంలో పట్టణంలోని త్రీ వీలర్స్ ఆటో వర్కర్స్ మంగళవారం సమావేశమై నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఈ కమిటీ ది పల్నాడు త్రీ వీలర్స్ ఆటో వర్కర్స్ యూనియన్ గా ఏర్పడి నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా కే. సతీష్, నూతన కమిటీ అధ్యక్షులుగా వడ్డవల్లి శివ గంగాధర్, డి. లాల్ బాబు, ఉపాధ్యక్షులుగా షేక్ యాసిన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ నాగూర్ షరీఫ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ రఫీ, వి.చిన్న సైదా, కార్యదర్శులుగా షేక్ హుస్సేన్, షేక్ కరీముల్లా, కోశాధికారిగా షేక్ సైదా, కార్యవర్గ సభ్యులుగా బత్తుల మునేశ్వరరావు, షేక్ బిల్లా జానీ, పఠాన్ బూరె శైదా, షేక్ హుస్సేన్ సయ్యద్ నాగుల్ మీరా, షేక్ రఫీ, సయ్యద్ బాజీ లుగా ఏర్పాటు చేసుకుని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. త్రీ వీలర్స్ ఆటో వర్కర్స్ గా పట్టణంలో సుమారు 300 మంది కార్మికులు మెయిన్ రోడ్డు వెంబడి ఆటోలు రిపేరు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం అని తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన వారై ఉండి చాలామందికి కనీసం ఇళ్ళు కూడా లేకుండా ఉన్నాం అని అన్నారు. త్రీ వీలర్స్ ఆటోలు రిపేర్ చేసుకోవడానికి షెడ్లు కూడా లేకుండా పోలీసువారిచే ఇబ్బందులు గురవుతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, మమ్మల్ని గుర్తించి సబ్సిడీ లోన్లు ఇప్పించి, ఉంటానికి సొంత ఇళ్లు నివాసాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ ముఖ్య నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరాస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జిల్లా బీసీ నాయకులు యడవల్లి కొండలు లు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండలు మాట్లాడుతూ, మీ సాధక బాధలు శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి మీకు నివాస గృహాలు ఏర్పాటు చేయటానికి, షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి స్థలాన్ని ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామని, పోలీసు వారిచే ఇబ్బందులు లేకుండా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# అనంత డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ లోని అనంత డిగ్రీ కళాశాల నందు వచ్చే నెల మే 5 వ తేదీన స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం అనేది 15 రకాల కంపెనీల వారిచే నిర్వహించబడుతుందని,పదవ తరగతి నుంచి డిగ్రీ విద్యను అభ్యసించిన యువతీ యువకులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కళాశాల యాజమాన్యం వారు తెలియజేయడం జరిగింది. ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతుందని ఇతర వివరాలకై రామాంజనేయులు 8790895790, హుస్సేన్ బాబు 84980 70087 నంబర్స్ కి ఫోన్ చేసి తగిన సమాచారం పొందవచ్చని కళాశాల యాజమాన్యం వారు తెలియజేయడం జరిగింది.

# ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ ఆర్టీసి డిపోలో మంగళవారం డయల్ యువర్ డి.ఎం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మొబైల్ ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఉయ్యాలవాడ మండలం చిన్న ఎమ్మనూరు గ్రామం నుండి నొస్సం మీదుగా జమ్మలమడుగు కు గతంలో ఆళ్లగడ్డ డిపో నుండి నడుపుతు తొలగించిన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఒక ప్రయాణికుడు అధికారుల దృష్టికి తీసుకొని రాగా ఉన్నతాధికారులకు నివేదిక పంపి చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు హామీ ఇచ్చారు.

# బద్వేల్ లో సంబరాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజవర్గ టిడిపి నాయకులు మంజూరు సూర్యనారాయణ రెడ్డి కి, కడప జిల్లాకోపరేటివ్ బ్యాంకు చైర్మన్గా నియమించడంతో సోమవారం రాత్రి బద్వేల్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు సూర్య నారాయణరెడ్డి కి జిల్లాస్థాయిలో పదవి రావడంతో కూటమి నాయకులు కార్యకర్తల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి

# రెండవ రోజు ఆర్టీసీ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష...



**తాడిపత్రి, ఏప్రిల్ 29, (ఉదయం న్యూస్):**

తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం నాడు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ రోజు ఆర్టీసీ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. డిపో అధ్యక్షులు కే జి ఎన్ బాబు, చైర్మన్ మహేశ్వర్ వారి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలో పాల్గొన్నవారు శశికళ, కుమారి, రమణయ్య, శేఖర్, కుమారి, రాజు, రంగయ్య, గౌడ్, నీలకంఠయ్య, లక్ష్మయ్య తదితరులు దీక్షలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# కాలుష్యం పై సమరం పారిశుధ్యం పనులు ముమ్మరం

### సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**శిరివెళ్ల ఉదయం న్యూస్:**



– మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప గారు కాలుష్యంపై సమరం చేపట్టారు. పారిశుధ్య నివారణ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి కట్టుబడి ఉంటూ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప ఆయా వీధులలో ఉన్నటువంటి డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం మురికినీరు తొలగించారు. డ్రైనేజీ కాలువలల్లో ప్రవాహానికి అడ్డంకిగా మారిన ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం ప్రక్షాళన దిశగా జెసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఊరికి దూరంగా తరలించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని దోమల ఉత్పత్తిని నియంత్రించేందుకు మలేరియా పరాన్న జీవులను గ్రామం నుండి సమూలంగా నిర్మూలించేందుకు పారిశుధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టినట్లు సర్పంచ్ డి హుస్సేన్ పీ గుర్రప్ప తెలియజేశారు. గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో అత్యధిక రికార్డు మెజార్టీతో సర్పంచ్ గా తమను గెలిపించారని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమము ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా కృషి చేస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని కుల మతాలకు అతీతంగా ప్రతి వీధిలో ప్రతి వాడలో పారిశుధ్య పనులు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ స్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజలందరికీ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత గురించి తమ నుండి తమ ఇంటి నుండే మొదలు కావాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు ఆహ్లాదకర వాతావరణానికి దోహదపడుతున్నట్లు సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. ప్రధాన డ్రైనేజీలతోపాటు నివాసాల ముందు ఉన్నటువంటి లాలీ కాలువలలో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వేస్తే ప్రభుత్వం చట్టపరమైనటువంటి జరిమానాలు విధిస్తుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సూచించిన తొట్లల్లో గాని కూడళ్లలో గాని వ్యర్థ పదార్థాల నిలువలు వేస్తే వాటిని గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బంది సేకరించి గ్రామానికి దూరంగా తరలిస్తున్నామని అన్నారు. డ్రైనేజీ మరియు లాలి కాలువల్లో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వేయకుండా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కోటపాడు గ్రామపంచాయతీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వంకదార పెద్ద శుభ సత్యనారాయణ గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్ తదితరుల ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నామని పారిశుధ్య నివారణ కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహిస్తూ గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా తాము ముందుకు వెళుతున్నట్లు సర్పంచ్ తెలియజేశారు.

# హరిత విప్లవం, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

### , రైతు రుణమాఫీ,అగ్రికల్చర్ ప్రైసెస్ కమిషన్.... కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి వల్లనే...

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కేరళ రాష్ట్రం కోజీకోడ్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులు-కార్మికుల మహాసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చీఫ్ గెస్ట్ గా హాజరై ప్రసంగించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో వ్యవసాయమే ఒక జీవన విధానం. అలాంటి వ్యవసాయ రంగం నేడు అకాల వర్షాలు, పెరిగిన పెట్టుబడులు, మార్కెట్ ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, మారిన వాతావరణ ప్రభావం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంది.భారతదేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ రంగ భాగస్వామ్యం క్రమంగా తగ్గుతుంది. 2016లో 17.5% కాగా.. ప్రస్తుతం అది 14% గా నమోదు అయ్యింది.. అయినప్పటికీ సగం జనాభా వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి వున్నారు.ఈ నేపథ్యంలో మనం చరిత్ర నుండి చాలా నేర్చుకోవాలి, స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేశాయి. స్వర్గీయ ఇందిరాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి నేతల సారథ్యంలో హరిత విప్లవాన్ని సాకారం చేశారు.అధిక ఉత్పత్తి ఇచ్చే విత్తనాలు, మెరుగైన నీటిపారుదల వ్యవస్థ, ఎరువులు అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఈ చర్యల మూలంగా ధాన్యం ఉత్పత్తి 55 మిలియన్ టన్నుల నుంచి 1978- 79 నాటికి 131 మిలియన్ టన్నులకు పెరిగింది, ఈ పరిణామం కేవలం వ్యవసాయ వృద్ధికే కాదు, గ్రామీణ ఉపాధిని, ఆర్థిక శక్తిని బలోపేతం చేసింది .రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కాంగ్రెస్ బాటలు వేసింది, 1965 లో లాల్ బహుదూర్ శాస్త్రి అగ్రికల్చర్ ప్రైసెస్ కమిషన్(%ూాజ%)ను స్థాపించారు. ఇందిరా, రాజీవ్ గాంధీల కాలంలో వ్యవసాయ ధరల కమిషన్ ను మరింత బలోపేతం చేశారు.రైతులు మన ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు.రైతులను స్వతంత్రులను చేసేందుకు రుణమాఫీ అవసరం అని..2008లో ప్రధాని మన్మోహన్ సింగ్ గారి నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 71,000 కోట్ల రుణాలను మాఫీ చేసింది, దీని ద్వారా దేశంలో 3.68 కోట్ల మంది రైతులకు అప్పుల భారం నుండి ఉపశమనం కలిగిందితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆశీర్వాదంతోనే ఏర్పడింది. ఇప్పటివరకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేశాం, రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 పెట్టుబడి మద్దతుగా అందిస్తున్నాం, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్, 10,547 కోట్ల విలువైన పంటల సేకరణ వంటి చర్యలు... రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది.సమాజాన్ని నడిపించేది.. అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులే. తక్కువ వేతనాలు, రక్షణ లేని పరిస్థితులు వారి జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. స్వాతంత్ర సమరయోధుల కాలం నుంచి కాంగ్రెస్ కార్మికుల హక్కుల కోసం పోరాడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16,19, 23, 24, 39, 41, 42, 43, 43 ఏ, 54 కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రేరణతోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రతి గ్రామస్తునికి 100 రోజుల ఉపాధి హామీని కల్పించింది. ప్రపంచంలోనే ఇది ప్రథమ నిబంధన, ఈ పథకం గ్రామీణుల వేతనాలు పెంచింది, వలసలను తగ్గించింది, వ్యవసాయ రంగానికి తోడ్పాటును అందించింది.

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఉపాధిని, ఆదాయాన్ని స్థిరంగా అందిస్తున్నాం, అసంఘటిత రంగ కార్మికులకు డిజిటల్ నమోదు ద్వారా బీమా, పెన్షన్ వంటి పథకాలు అందిస్తున్నాం.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి 12,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాం.

గిగ్ వర్కర్ల హక్కులను గుర్తించి, వారికి ఆరోగ్య బీమా, సామాజిక భద్రత కల్పించే విధానాలను తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తుంది.

## అక్రమ ఇసుక డంపు పై కోహెడ పోలీసుల కొరడా.?

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



అక్రమంగా డంపు చేసిన 95 టన్నుల ఇసుకను పట్టుకున్న కోహెడ పోలీసులు.
కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులో రెండు చోట్లలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారం పై కోహెడ పోలీసులు వెళ్లి డంపును స్వాధీనం చేసుకొని తదుపరి తగిన చర్య గురించి, తహశీల్దార్ కోహెడ అప్పగించ నైనది.

## ఎంసీహెచ్చార్డీ వైస్ చైర్ పర్సన్ గా శాంతికుమారి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి పదవి విరమణ పొందుతున్న శాంతికుమారిని హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఎంసీహెచ్చార్డీ,వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది.
ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంసీహె చ్చార్డీ వైస్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్ జనరల్ డీజీ, గా అదనపు బాధ్యతలను కూ డా ఆమెకు అప్పగించారు.
శాంతికుమారి నేడు పదవీ విరమణ చేశాక ఈ బాధ్యతలను చేపడతారు. ఇప్పటివరకు ఎంసీహెచ్చా ర్డీ,డీజీగా ఉన్న శశాంక్ గోయల్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సీజీజీ, వైస్ చైర్మన్‌గా బదిలీ అయిన నేపథ్యంలో ఆ బాధ్యత లను శాంతికుమారికి అప్పగించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్న మంత్రి.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తికి రానున్నా రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.భూ భారతి అవగాహన కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి.మంత్రి కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దాం.. ఎమ్మెల్యే మేఘారెడ్డి
ఈనెల 30/04/25 బుధవారం రోజున రాష్ట్ర రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రానున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు హెలిపాడ్ ద్వారా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు.మధ్యాహ్నం 2:10 గంటలకు మెడికల్ కళాశాల వద్ద నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహాన్ని, కళాశాల ప్రధానాచార్యుల నివాస సముదాయాన్ని ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 2:20 గంటలకు వనపర్తి %వీుణూ% కార్యాలయ సముదాయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభిస్తారు.రేవల్లి, ఏదుల, శ్రీరంగాపురం మండలాలకు నూతనంగా మంజూరైన తాసిల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాలకు ఇక్కడే శంకుస్థాపన చేస్తారు.ఎస్సీ రెసిడెన్షియల్ వసతి గృహ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 2:30 గంటలకు శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల %దీజ% వసంతి గృహం పునరుద్ధరణ పనుల ను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 2: 40 గంటలకు నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 3 గంటలకు పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.వేసవి శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం వనపర్తి మండల భూభారతి చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు.కావున ఇట్టి కార్యక్రమానికి %ణజజదీ% చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్యతో పాటు సింగిల్విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు, వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పరిధిలోని అన్ని గ్రామాల, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సభ్యులు, %చీూఖ×% సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పార్టీ శ్రేణులు, %ూజ, ూ, దీజ%, మైనార్టీ విభాగాల నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసింది .వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కోరారు

## భూ సమస్యలు పరిష్కరించాలన్నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




మంగళవారం మార్కుక్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన, ములుగు మండల కేంద్రంలోని కే ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలకి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
గతం లో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది.
సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు.
రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయి.
మనిషికి ఆధార్ భూమికి భూ దార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు జీపిఆర్ఎస్ లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడం లో ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగపడుతుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు.
భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.
గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉంది.
ఇక్కడ విచ్చేసి రైతులు, పట్టెదార్లు, ప్రజాప్రతినిధులు యొక్క సలహాలు సూచనలు అందించిన ప్రతిదీ ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు.

# చెత్త డబ్బాలో లంచం డబ్బులు..?

ఈ ఎస్ఐ రూటే సపరేటు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



షామీర్ పేట్ పోలీసు స్టేషన్ లో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఎస్ఐ సంఘటన కేసులో ట్విస్టులు వెలుగులోకి వచ్చాయి. అరగంట పాటు సాగిన ఈ ఆసక్తికరమైన సంఘటనలు అచ్చం సినిమా థ్రిల్లర్ ను తలపించే విధంగా షామీర్ పేట్ ఠాణా ఎస్ఐ పరుశురాం లంచం డబ్బులు ముట్టడానికి చేసిన ప్రయత్నం ఏసీబీ అధికారులనే ఆశ్చర్యానికి గురి చేసింది.
షామీర్ పేట్ ఎస్ఐ పరుశురాం గోల్డ్ డ్రాప్ నూనే స్టాక్ గోల్ మాల్ కేసులో నిందితుల నుంచి సోమవారం 22 వేల రూపాయాలు లంచం తీసుకునేందుకు ఎస్ఐ పరుశురాం ముందుగా కేసులో నిందితులు సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు వచ్చారు. వారు తీసుకు వచ్చిన లంచం డబ్బును ముందుగా ఎస్ఐ పరుశురాం తన కుడి కాలు పక్కను ఉన్న చెత్త డబ్బాలో వేయించాడు. ఆ తర్వాత చెత్త డబ్బాను కుడి నుంచి ఎడమ కాలు దగ్గరకు మార్చాడు. అనంతరం డబ్బు తీసుకువచ్చిన వారిని మర్యాదపూర్వకంగా స్టేషన్ బయటి వరకు దగ్గర ఉండి పంపించాడు. ఆ తర్వాత తన సీటు దగ్గర కూర్చోన్ని 10 నిమిషాలు ఆగిన తర్వాత చెత్త డబ్బాలో ఉన్న 22 వేల రూపాయాలను చేతితో తీసుకున్నాడు. ఈ విషయం అక్కడే మఫ్టీలో ఉన్న ఏసీబీ అధికారులు పసిగట్టగానే ఎస్ఐ పరుశురాం ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇదే నిందితుల నుంచి ఏప్రిల్ 21 వ తేదిన 2 లక్షల రూపాయాలను లంచంగా తీసుకున్న వ్యవహారాన్ని ఏసీబీ అధికారులు రాబట్టారు.
సీసీ కెమెరాలు లేని చోట తీసుకువెళ్లి, రోడ్డు పై వదిలేశారు
షామీర్ పేట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల గోల్డ్ డ్రాప్ మంచి నూనె స్టాక్ గోల్ మాల్ కు సంబంధించి ఓ కేసు నమోదైంది. ఈ సంఘటనకు సంబంధించి గోల్డ్ డ్రాప్ కంపెని వారు షామీర్ పేట్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. దీని పై దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం ఆరు మంది మీద కేసును నమోదు చేశారు. చీటింగ్ కేసులో నోటీసులు ఇచ్చి విచారించాల్సి ఉండగా పోలీసులు అరెస్టు చేస్తామని ఓ భయాన్ని సృష్టించారు. అలా నిందితులు తమను అరెస్టు చేయొద్దని ఎస్ఐ పరుశురాం ను సంప్రదించడంతో ముందుగా 2 లక్షలు ఇవ్వాలని ఎస్ఐ పరుశురాం డిమాండ్ చేశాడు. ఈ 2 లక్షలను ఈ నెల 21వ తేదిన సాయంత్రం సమయంలో నిందుతులు స్టేషన్ కు డబ్బుతో వచ్చారు. వారిని కారులో ఎక్కించుకుని సీసీ కెమెరాలను లేని చోట ఎస్ఐ పరుశురాం కారును ఆపాడు. 2 లక్షల రూపాయాల ను ముట్టుకోకుండా కారు డిక్కీలో పెట్టించాడు. ఆ తర్వాత వారిని రోడ్డు పైనే వదిలేశాడు. కారు తీసుకుని స్టేషన్ కు వచ్చి డబ్బును కొంత సమయం పాటు ఆగి వాటిని తీసుకున్నట్లు ఏసీబీ అధికారుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. అలా 2 లక్షలు తీసుకున్న తర్వాత ఇంకా డబ్బులు కావాలని అడిగి సోమవారం ఏసీబీ కి ఎస్ఐ పరుశురాం దొరికి పోయాడు. అయితే ఏసీబీ అధికారులు దర్యాప్తులో ఇలా ఈ కేసులో ఉన్న ఆరుగురి నిందితుల్లో ఇప్పటికే ముగ్గురు దగ్గర అరెస్టు చేస్తామనే భయాన్ని పుట్టించి డబ్బులు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులకు సమాచారం ఉంది. దీని పై కూడా విచారణ చేస్తున్నారు.
ఉన్నతాధికారి పాత్ర ఆరా?
ఈ లంచం వ్యవహారంలో ఎస్ఐ తో పాటు స్టేషన్ లోని ఉన్నతాధికారి పై పాత్ర పై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. కేసు నమోదైన నిందితుల నుంచి ఎస్ఐ పరుశరురాం ఒకరు ఇంత మొత్తం భారీ మొత్తంలో లంచం తీసుకోవడం అసాధ్యం. ఈ లంచంలో ఇంకా ఎవరి వాటాలు ఎంత అనే కోణంలో ఏసీబీ అధికారులు విచారణను చేస్తున్నట్లు తెలిసింది. అంతే కాకుండా ఏప్రీల్ 21వ తేదిన తీసుకున్న 2 లక్షల రూపాయాల లంచం తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, ఎస్ఐ పరుశురాం కదలికల పై ఏసీబీ అధికారులు దృష్టి పెట్టారు. ఉన్నతాధికారి పాత్ర పై ప్రాథమిక ఆధారాలు లభించగానే పోలీసు ఉన్నతాధికారులకు నివేదికను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

## కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్గా కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్గా

ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

బద్వేలు ఉదయం ప్రతినిధి





కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా బద్వేలు నియోజకవర్గ కూటమి నేత ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్య నారాయణరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి మొదలు నుంచి తెలుగుదేశం పార్టీలో ఉన్నారు ఆ పార్టీకి ఎనలేని సేవలు అందించారు దివంగత మాజీ మంత్రి బిజీ వేముల వీరారెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త రితేష్ రెడ్డి లకు ఆయన అత్యంత సన్నిహితులు

**32 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీతో**

సాధారణంగా రాజకీయ నాయకులు పదవులపై ఆశలు పెంచుకొని ప్రజలతో ఓట్లు వేయించుకొని పదవులువచ్చాక ప్రజల కష్టాలను మర్చిపోతారు.కానీ బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి నేర్పిన రాజకీయ బాటలో నిరంతరం అట్లూరు మండలం బద్వేల్ మండలం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తూ సత్యం, ధర్మం, నీతి నిజాయితీగా రాజకీయం చేస్తున్నాడు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి దేనిలో లేదని ఆయన అన్నారు. నేను గత కొన్ని సంవత్సరాల నుండి అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీలలో మరియు బద్వేల్ పట్టణంలోని కొన్ని వార్డులలో నీ ప్రజలకు సేవలు అందిస్తున్నాను అని ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుపేదకుటుంబాలకు,అనారోగ్య బాధితులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పార్టీ ఇంచార్జ్ నేతృత్వంలో పరిష్కారం చేసుకుంటు న్నామని, పెన్నప్లు గ్రామాల్లో రోడ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అట్లూరు మండలం లో ఉన్న రైతులు పంటలను కాపాడుకునేందుకు చెరువులకు నీటిని అందించుటకు తెలుగు గంగకాలవ రిపేర్లు మరమ్మత్తులు కాలువ నిర్మాణాలకు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 1000 వీధిలైట్ల కోసం సొంత నిధులు వెచ్చించడం ఇలా నేను ఏ పని చేసినా ప్రజలతో ఎలాంటి పైసలు ఆశించకుండా వాళ్ల పనుల కోసం నా వ్యక్తిగత డబ్బులను ఖర్చు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కృషి ఇన్ఫ్రాటెక్ కంపెనీలో సుమారు రెండువేల మందికి పైగా జీవనోపాధి కల్పించడం జరిగిందని, కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య ఉందని నా దృష్టికి రావడంతో 4మంచినీటి ప్లాంట్లకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటివి ఎన్నో ముఖ్యమైన పనుల కోసం నిరంతరం ప్రజలకు విజయమ్మ, రితిష్ రెడ్డి ల అండతో నేను సేవ చేయడానికి ముందు ఉంటానని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. నా సొంత డబ్బులతోనే 50 కి పైగా నూతన దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. వీరారెడ్డి విజయమ్మ రితీష్ రెడ్డి నేర్పిన రాజకీయంలో నేను ఉన్నన్ని రోజులు ప్రజలకు నిరంతరం సేవకుడినిగా సేవలు అందిస్తూ ఉంటానని ఆయన తెలిపారు. అదేవిధంగా నా కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబు నాకు ఎలాంటి పదవి ఇచ్చినా దానికి సంపూర్ణ న్యాయం చేస్తానని ఆయన అన్నారు. గత 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు రితీష్ రెడ్డిల చూపిన మార్గంలో నీతి నిజాయితీతో ప్రజలకు సేవలు అందించడానికి కారకులు కావున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మునుముందు రాజకీయాల్లో వారి ఆశీర్వాదం నాపై ఉండాలని ఆయన కోరారు.

**"క్రియాశీల నాయకులు సూర్యనారాయణ రెడ్డి"**

మంచూరు సూర్యనారాయణ రెడ్డికి కులమత బేధాలు ఉండవని ఆయన వాటిని పక్కన పెట్టి మనుషులందరూ సమానం అని చూసే వ్యక్తి మంచూరు సూర్యనారాయణ రెడ్డి అని మా అట్లూరు మండలానికి ఆయన గత కొన్నిసంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి సహకారంతో సేవలందిస్తున్నారని, రాజకీయ మార్గంలో వారు సహనం ఓర్పుతో ప్రజల మధ్య లో ఉంటూ ప్రజల సమస్యల్లో లీలమై సమస్యలను పరిష్కరిస్తున్నాడని ఆయన కష్టానికి సరైన ఫలితం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టాలను, రైతుల కష్టాలను మంచూరు సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే తక్షణమే పరిష్కారం చేసే వారని మా బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలందరూ దివంగత వీరారెడ్డిని, మాజీ ఎమ్మెల్యే విజయమ్మను, రితీష్ రెడ్డిని, మంచూరు సూర్యనారాయణ రెడ్డిలని ఒక దేవుడిలా కొలుస్తారని ఇలాంటి నాయకులు రాజకీయాలలోఎల్లకాలం ఇలాంటి మంచి నాయకులు ఉండాలని తెలిపారు.అదేవిధంగా అట్లూరు మండలం ,బద్వేల్ పట్టణం ల లో గ్రామ ప్రజల సమస్యల్లో భాగంగా పంచుకొని గ్రామాలకు ప్రజలకు వెన్నుముకగా నిలిచిన లాంటి మంచి నాయకుడు మా గ్రామాల మధ్యన ఉన్నందుకు మేము ఎంతో పుణ్యం చేసుకున్నామని అట్లూరు మండలం, బద్వేల్ పట్టణ ప్రజలు అంటున్నారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డికి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నేర్పిన రాజకీయంలో వారితోపాటు అడుగులు వేస్తూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి కష్టాన్ని గుర్తించి ఆయనకు కడప జిల్లా కోపరేటివ్ బ్యాంకు చైర్మన్గా పదవి దక్కింది నిస్వార్థ పరుడైన సూర్యనారాయణ రెడ్డి కడప జిల్లా రైతన్ననికి మేలు చేస్తానని సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు తనను చైర్మన్గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి ప్రెసిడెంట్ పురందేశ్వరి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయ కర్త రితేష్ రెడ్డి కడప జిల్లా కూటమి నాయకులకు కూటమి ఎమ్మెల్యేలకు ఇన్చార్జిలకు సూర్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## హైలెవల్ వంతనే నిర్మాణం కోసం శంకు స్థాపన చేసిన

**సైదాపూర్ మండల పెర్కెపల్లి లో 347.00 లక్షలతో పెర్కెపల్లి ల నుండి వెన్కేపల్లి వెళ్ళే రోడ్డు పై మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పెర్కెపల్లి నుండి దుద్దెనపల్లి వెళ్ళే రోడ్డు పై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం 347.45 లక్షలతో శంకు స్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
దశాబ్దకాలంగా బ్రిడ్జి లు లేక ద్వీపంలో మాదిరి తమ గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో బ్రిడ్జి లు శంకు స్థాపన చేసుకోవడం పట్ల గ్రామస్థుల హర్షం.
గతంలో పేర్కెపల్లి లో వాగులో పడి కొట్టుకుపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయని ఇక నుండి వర్ష కాలంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్న గ్రామస్తులు.
పేర్కెపల్లి లో హైలెవల్ బ్రిడ్జి ల శంకుస్థాపన చేసుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి తెలిపిన పేర్కెపల్లి గ్రామస్థులు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
సైదాపుర మండల పేర్కపల్లి గ్రామానికి సంబంధించిన రెండు రోడ్లలో హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.
పెరికపల్లి నుండి వెన్కేపల్లి బ్రిడ్జి నిర్మాణానికి 3.47 కోట్లు , పెర్కేపల్లి నుండి దుద్దెనపల్లి మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 3.47 కోట్లతో శంకుస్థాపన చేసుకోవడం జరిగింది
ప్రజల ఆకాంక్షల దాదాపు 7 కోట్ల రూపాయలు రెండు బ్రిడ్జిల వల్ల పెర్కేపల్లి గ్రామం ద్వీపం నుండి బయటపడి వివిధ గ్రామాలతో సంబంధాలు మెరుగుపడేలా సమాజంలో అడుగు పెడుతున్నారు.
పెరికపల్లి గ్రామస్థులకు శుభాకాంక్షలు
ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం..అనుమతులు పొంది టెండర్ ప్రక్రియ పూర్తి అయి పనులు పూర్తి చేయాలని చెప్పం.
ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధన్యవాదాలు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# విశాఖ-కుప్పం-గుంటూరు మేయర్ పదవులు దక్కించుకున్నా టిడిపి:

**అమరావతి, ఉదయం న్యూస్**




విశాఖ గుంటూరు కుప్పం మేయర్ పదవులను దక్కించుకున్న టీడీపీ షాక్ లో వైసీపీ విశాఖ మహానగర పాలక మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.
జీవీఎంసీ మేయర్‌గా కూటమి అభ్యర్థి, టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఎన్నికై నట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటించి. ఆయనకు ధ్రువపత్రం అందజేశారు.
మహా విశాఖ నగర పాలక సంస్థకు 2021లో ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ అభ్యర్థిగా పీలా శ్రీనివాస రావు పేరును అధిష్ఠానం ప్రకటించింది. అప్పట్లో మెజార్టీ లేకపోవడంతో పీలా కు పదవి దక్కలేదు.
నాలుగేళ్ల పాటు పార్టీ బలోపేతానికి చేసిన కృషితో పాటు, వైకాపా ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడిన పీలా శ్రీనివాస రావుకు పార్టీ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. మేయర్‌గా పీలా ఎన్నికతో జీవీఎంసీ కార్యాలయం బయట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆయన అభిమానులు క్రేన్‌పై భారీ గజమాలను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పీలా శ్రీనివాస రావు మాట్లాడుతూ నిస్వా ర్థంగా పనిచేస్తానన్నారు. సీఎం చంద్రబాబునా యుడు చెప్పినట్టు విలువలతోపాటు పార్టీ, ప్రభుత్వ విధానాలకు లోబడి పనిచేస్తానన్నారు.
తనకు మేయర్‌గా అవకాశం కల్పించిన కార్పొరేటర్లు, కూటమి నాయకులకు ధన్యవాదా లు తెలిపారు. గుంటూరు మేయర్‌గా కోవెలమూడి గుంటూరు మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు.
కూటమి బలపరిచిన రవీంద్రకు 34, వైసీపీ మద్దతిచ్చిన వెంకటరెడ్డికి 27 ఓట్లు వచ్చాయి. కుప్పం కూడా టీడీపీకే చిత్తూరు జిల్లా కుప్పం పురపాలిక ఛైర్మన్ ఎన్నికను నిర్వహించారు.
ఐదో వార్డు కౌన్సిలర్ సెల్వరాజ్‌ను టీడీపీ అభ్యర్థిగా, హఫీజ్‌ను వైసీపీ ప్రతిపాదించింది. సెల్వ రాజ్‌కు 15 ఓట్లు, హఫీజ్‌కు 9 ఓట్లు వచ్చాయి. దీంతో సెల్వరాజ్ గెలిచినట్లు ప్రకటించారు.

## డీజీపీ రేసులో 8 మంది.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు 8 మంది పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వంరవి గుప్తా 1990 బ్యాచ్, సీవీ ఆనంద్ 1991 బ్యాచ్, డా. జితేందర్ 1992 బ్యాచ్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 1994 బ్యాచ్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి 1994 బ్యాచ్, బి. శివధర్ రెడ్డి 1994 బ్యాచ్, డా. సౌమ్య మిశ్రా 1994 బ్యాచ్, శిఖా గోయల్ 1994 బ్యాచ్ పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వంఅర్హతల ఆధారంగా జాబితా నుంచి ముగ్గురి పేర్లను సూచిస్తూ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్న యూపీఎస్సీ
ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతున్న డా..జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ.కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా ఈ ఏడాది డిసెంబర్ 19న పదవీ విరమణ.సీవీ ఆనంద్ 2028 జూన్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్, బి. శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28, డా. సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30, శిఖాగోయల్ 2029 మార్చి వరకు సర్వీస్.

## శాంతి చర్చలకు పిలవండి: కేంద్రానికి మావోయిస్టుల లేఖ

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేంద్రం తమను శాంతి చర్చలకు పిలవాలని కోరుతూ మావోయిస్టుల పేరిట మరోసారి లేఖ విడుదల చేశారు.
కర్రే గుట్టల్లో ఐదు రోజులుగా కూంబింగ్ జరుగుతుందని ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేసి చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీని కోరింది.
శాంతి చర్చలకు తాము సిద్ధమని, గతవారం కూడా లేఖ రాసినట్లు పేర్కొంది, శాంతి చర్చలకు అను కూలమైన వాతావరణం సృష్టించాలని విజ్ఞప్తి చేస్తూ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేక విడుదల అయింది.

## ఎమ్మెల్యేలకు రేవంత్ హెచ్చరికలతో కూడిన సందేశం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పార్టీ ఎమ్మెల్యేల విషయంలో అంత సంతృప్తిగా లేరు. వారు ప్రజలకు వద్దకు వెళ్లడం లేదని, హైదరాబాద్‌లోనే టైం పాస్ చేస్తున్నారని ఆయన ఫీలవుతున్నారు. అదే సమయంలో పదవుల కోసం ధిక్కరణ వ్యాఖ్యలు చేస్తూండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి తనను నమ్ముకుంటే మేలు జరుగుతుందని సలహా ఇచ్చారు.
అద్దంకి దయాకర్ ను రేవంత్ రెడ్డి ఉదాహరణగా చూపించారు. ఆయనకు ఎమ్మెల్సీ ఇప్పిస్తానని హామీ ఇచ్చానని ఇప్పించాన్నారు. పదవులు రాని వాళ్లు ఓపికగా ఉండాలని.. తొందరపడితే నష్టపోతారని హెచ్చరించారు. సీఎల్పీ సమావేశం పెట్టి ఎమ్మెల్యేలను ప్రజల్లోకి వెళ్లాలని చెప్పినా వెళ్లడం లేదని, కొంత మంది ఎమ్మెల్యేలు పార్టీ లైన్ దాటిపోయారని రేవంత్ స్పష్టం చేశారు. వారు మారక పోతే భవిష్యత్ ఉండదని కూడా స్పష్టం చేశారు.
అదే చిట్ చాట్‌లో కేసీఆర్ పై రేవంత్ విమర్శలు చేశారు. ఎల్కతుర్తి సభలో అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడారని, ఖజానాను లూటీ చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని కేసీఆర్ అంటున్నారని మండిపడ్డారు. తాను ముఖ్యమంత్రి అయిన రెండో రోజునే కేసీఆర్ గుండె పగిలిందన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి తన పాలనపై చర్చ జరుగుతుందని. ఇప్పుడు చేసే ప్రచారం అంతా ఉత్తదేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు మరో ఐదేళ్లు అవకాశం ఇస్తారని రేవంత్ గట్టి నమ్మకంతో ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు కాదు.. కాంగ్రెస్ బూస్టింగ్ ఇచ్చిన కేసీఆర్ స్పీచ్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రస్తుత రాజకీయ పరిణామాలతో కేసీఆర్ కమలం పార్టీ మద్దతు కోరుతున్నారా అసలే సోషల్ మీడియా ఊపును చూసి బలుపు అనుకుంటున్న బీఆర్ఎస్ కు భవిష్యత్ ఉండాలంటే జాతీయ పార్టీ అండదండలు ఉండాలని భావిస్తున్నారా, బీఆర్ఎస్ ను లేకుండా చేయాలని కుట్రలు చేశారని పార్టీ రజతోత్సవ సభలో ఆరోపించిన కేసీఆర్, బీజేపీని టార్గెట్ చేయకపోవడం వెనక బలమైన కారణం ఉందా? అంటే అవుననే సమాధానం వస్తోంది.
కేసీఆర్ ప్రసంగంపై ఎన్నో అంచనాలు బీఆర్ఎస్ పొలిటికల్ జర్నీపై మరెన్నో అనుమానాలు, వెరసి పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ అదర గొడుతారని, సందేహాలను పటాపంచలు చేస్తారని విస్తృత ప్రచారం కొనసాగింది. గులాబీ అధినేత ప్రసంగం ఆ అంచనాలను అందుకోలేకపోగా. మరెన్నో అనుమానాలను తెరమీదకు తీసుకొచ్చింది. తన స్పీచ్ ఆద్యంతం కేసీఆర్ కాంగ్రెస్ ను మాత్రమే టార్గెట్ చేశారు. బీజేపీకి మాత్రం చిన్న టచప్ ఇచ్చి వదిలేయడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.
సోషల్ మీడియాలో బలం కనిపిస్తున్నా బీఆర్ఎస్ కు గ్రౌండ్ లో బలం పెరిగిందా అంటే అనుమానమే. కానీ, బీజేపీ మాత్రం గ్రౌండ్ లో బలంగా పుంజుకుంది. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ కొంత బీజేపీ అకౌంట్ లోకి షిఫ్ట్ అవ్వడమే. బీజేపీ అధినాయకత్వం కూడా తెలంగాణపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడం బీఆర్ఎస్ ను కొంత కలవరపాటుకు గురి చేసేదే. ఈ సమయంలో కాంగ్రెస్ , బీజేపీపై సమాంతర విమర్శలు చేయాల్సిన కేసీఆర్.. కేవలం హస్తాన్ని,గాంధీ ఫ్యామిలీని మాత్రమే టార్గెట్ చేయడం వెనక రీజన్ ఏంటన్నది ప్రాధాన్యత సంతరించుకుంది.
ఇప్పటికే బీఆర్ఎస్-బీజేపీ ఒకటేనే ప్రచారాన్ని కాంగ్రెస్ ఇంకా వాడుకలో ఉంచుతోంది. అయినప్పటికీ పార్టీ రజతోత్సవ సభలో బీజేపీని ఒక్క ఆపరేషన్ కగార్ మినహా ఎక్కడా కేసీఆర్ టార్గెట్ చేయలేదు. ఇది బీఆర్ఎస్ బలహీనతకు నిదర్శమని, అవసరమైతే బీజేపీతో చెలిమి ఉంటుందనే దూరదృష్టి వలెనే కేసీఆర్ బీజేపీని విమర్శించలేదనే కాంగ్రెస్ చేస్తున్న వాదనకు బలం చేకూర్చేదే. కాంగ్రెస్ , బీజేపీలపై ఎదురుదాడి చేసి నోరుమూయిస్తారని బీఆర్ఎస్ శ్రేణులన్నీ గంపెడు ఆశలు పెట్టుకుంటే.. కేసీఆర్ మాత్రం బీఆర్ఎస్ పై ఎటాక్ చేసేలా కాంగ్రెస్ కు చాన్స్ ఇచ్చారనే వాదనలు వినిపిస్తున్నాయి.

## తక్షణమే వారంతా పల్నాడును వదిలిపోవాలి

### పల్నాడు జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 29 :**



పాకిస్థాన్ పౌరులు ఎవరైనా పల్నాడు జిల్లాలో ఉంటే తక్షణమే వెళ్లిపోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థాన్ వీసాలతో ఉండేందుకు వీలు లేదన్నారు. అక్రమంగా నివసిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా అటువంటి వారికి ఆతిథ్యం ఇచ్చే వారిపైనా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.




## కాశ్మీర్ లేకపోతే భారత్ పరిస్థితి ఏమిటి? మీకు తెలియని షాకింగ్ నిజాలు

**ఉదయం న్యూస్**

ఆ ప్రాంతం కోసమే యుద్ధం మొదలైంది. ఆ ప్రాంతం కోసమే తీవ్రవాదం పుట్టుకొచ్చింది. ఆ ప్రాంతం కోసమే నేటికీ పోరాటం జరుగుతోంది. ఇప్పటికే చాలా ప్రాంతాన్ని కోల్పోయాం. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గా దాన్ని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోడానికి పోరాడుతున్నాం. ఈ నేపథ్యంలో కాశ్మీర్ ని లాగేసుకోడానికి పాక్ కుతంత్రాలు పన్నుతోంది. అక్కడ అలజడి రేకెత్తించి భూమిపై స్వర్గంలా ఉన్న కాశ్మీర్ ని చిందరవందర చేసి తన పంతం నెగ్గించుకోవాలనుకుంటోంది. ఆ అలజడితో భయపడిపోయి కాశ్మీర్ ని తమకు అప్పగిస్తారేమోననే దురాశ పాకిస్తాన్ ది. కానీ కాశ్మీర్ విషయంలో ఒక్క అంగుళం కూడా వదులుకోడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా లేదు.

**అసలింతకీ కాశ్మీర్ లో ఏముంది..?**
**అది మన దేశానికి ఎందుకంత ప్రత్యేకత.**

ప్రపంచ పటంలో భారత దేశాన్ని ఒక ప్రాణం ఉన్న ఆకారంగా భావిస్తే దానికి తలలాంటిది జమ్మూ కాశ్మీర్. ఆ ప్రాంతం లేకపోతే తలలేని మొండెం లాగా ఉంటుంది భారత పటం. కేవలం ఆకారానికే కాదు, నిజంగానే కాశ్మీర్ అనేది భారత్ కు ఆత్మలాంటిది.

**కాశ్మీర్ లో ఏముంది..?**

భారత్ లో అందుబాటులో ఉండే కుంకుమ పువ్వు 100 శాతం కాశ్మీర్ లోనే పండుతుంది. మన దేశం నుంచి అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియాకు ఎగుమతి అవుతున్న వాల్ నట్ 95 శాతం కాశ్మీర్ లోనే లభిస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గోల్డెన్ యాపిల్ పంట 75శాతం కాశ్మీర్ లోయలోనే పండుతుంది. శ్రీనగర్, బారాముల్లా, పుల్వామా ప్రాంతాలు గోల్డెన్ యాపిల్ పంటకు అనుకూలమైన వాతావరణాన్ని కలిగి ఉంటాయి. రాజోరీ, పూంచ్ ప్రాంతాల్లో 30 శాతం తేనె లభిస్తుంది. పుట్టగొడుగులకు కూడా జమ్మూకాశ్మీర్ సుప్రసిద్ధం. జమ్మూ ప్రాంతంలో 30శాతం పుట్టగొడుగులు లభిస్తాయి. లద్దాక్ నుంచి 40 శాతం ఆప్రికాట్ లభిస్తుంది. కాశ్మీరీ శాలువాలు 80శాతం ఇక్కడే తయారు చేస్తారు.

**భువిపై స్వర్గం..**

జమ్మూ కాశ్మీర్ ని భూతల స్వర్గంగా పేర్కొంటారు. అక్కడ అందమైన వాతావరణం, ఆకట్టుకునే పరిసరాలు, ఉల్లాసభరితంగా ఉండే కొండలు, లోయలు విహారయాత్రలకు అనుకూలంగా ఉంటాయి. దాల్ లేక్ షికారా రైడ్ అత్యద్భుతంగా ఉంటుంది. సోన్ మార్గ్, గుల్ మార్గ్, పహల్గాం ప్రాంతాలను కలిపి మినీ స్విట్జర్లాండ్ అంటారు. ప్రపంచంలోనే రెండో అత్యంత ఎత్తైన శిఖరం కె2 జమ్మూకాశ్మీర్ లోని హిమాలయాల్లో ఉంది. భారత్ లో అత్యంత పొడవైన రైల్ టన్నెల్ పీర్ పంజల్ ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి సియాచిన్ కూడా కాశ్మీర్ కి ప్రాముఖ్యత తెచ్చిపెట్టింది. అమర్నాథ్ యాత్ర, వైష్ణోదేవి దర్శనం.. ఇవన్నీ కాశ్మీర్ భారత్ లో ఉండటం వల్లే మనకు సాధ్యమవుతున్నాయి. లేకపోతే ఆయా ప్రాంతాలకు మనం కూడా వీసా తీసుకుని వెళ్లాల్సిందే.

**10వేల కోట్ల ఆదాయం..**

జమ్మూ కాశ్మీర్ ప్రముఖ పర్యాటక కేంద్రం. ఏడాదిలో ఒక్కసారి, వేసవి సమయంలో పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది మొత్తం అక్కడి ప్రజలకు జీవనభృతి. ప్రతి ఏటా టూరిస్ట్ ల ద్వారా 10వేల కోట్ల రూపాయల ఆదాయం జమ్మూకాశ్మీర్ ప్రజలకు లభిస్తుంది. ఇన్ని ప్రత్యేకతలున్నాయి కాబట్టే జమ్మూకాశ్మీర్ ని సొంతం చేసుకోవాలనుకుంటోంది పాక్. అందుకోసం పాపిష్టి పనులన్నీ చేస్తోంది.



## కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అభినందన వెల్లువ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డికి అభినందనలు వెల్లువెత్తునాయి గత 32 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తున్న సూర్యనారాయణ రెడ్డికి కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్గా నియమితులు కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు ఆయనను అభినందనలతో
ముంచేస్తున్నారు మంగళవారం సూర్యనారాయణ రెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మను కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు అలాగే బద్వేల్ లో సూర్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి విగ్రహానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన సీనియర్ కాంట్రాక్టర్ సీనియర్ టిడిపి నాయకులు మంచూరి సూర్యనారాయణ రెడ్డి గారు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రివర్యులు బిజి వేముల వీరారెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పలు కాంస్య విగ్రహాలకు భారీ పూలమాలలు వేసి బాణా సంచి కాల్చి పలువురికి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బద్వేల్, గోపవరం అట్లూరు పలు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని సూర్యనారాయణ గారిని శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు
కడప జిల్లా సహకార బ్యాంకు ఛైర్మెన్ గా ఎంపిక అయిన మంచూరు సూర్య నారాయణ రెడ్డి ని తెలుగు యువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా కాలనీ అయన స్వగృహం లో గజమాల శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా జహంగీర్ బాషా మాట్లాడుతూ ఆపదలో ఎవరు వున్నా నేను ఉన్నానంటూ ఆదుకునే మంచి వ్యక్తి తెలుగు దేశం పార్టీ లో కీలక పాత్ర పోషిస్తున్న సూర్యనారాయణ రెడ్డి ని జిల్లా సహకార బ్యాంకు ఛైర్మెన్ గా పార్టీ అధిష్టానం కు టిడిపి నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి మాజీ ఎంఎల్ ఏ విజయమ్మలు సిఫారసు చేసి ఆయనకు జిల్లా పదవి దక్కేలా చేయడం సంతోషం అన్నారు సూర్య నారాయణ రెడ్డి భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ న్నా నని తెలిపారు ఈ కార్యక్రమంలో సిరిగిరి పల్లె ముస్తఫా మున్రెడ్డి ఎల్లారెడ్డి మాచుపల్లి కృష్ణారెడ్డి మహబూబ్ బాషా సత్తార్ రఫీ గోరే నరసింహారెడ్డి కేశవ జిలాని తదితరులు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## బుల్లితెర సీరియల్స్ లలో బిజీబిజీ షెడ్యూల్ లో పర్వతం సాయి కుమార్...........

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



దర్శన్ వల్లంకొండు , పర్వతం సాయికుమార్ సీరియల్ చిత్రీకరణలో పాల్గొన్నప్పటి నుంచి ఇద్దరు స్నేహితులు. వరంగల్ జిల్లా చింతనెక్కొండ గ్రామం వాసి పర్వతం ఎల్లా స్వామి ధర్మపత్ని ప్రమీల కుమారులు రాజు , అర్జున్ , సాయి కుమార్ అనే ముగ్గురు కుమారులు. పర్వతం సాయి కుమార్ అనే యువకుడికి చిన్నపటి నుంచి యాక్టింగ్ చేసి కళా రూపంలో నిరూపించాలి అని ఆయన తపన. 5వ తరగతి చదివేటప్పటి నుంచి తన కళను ఏదోక విధంగా ప్రదర్శించాలని అనుకునేవాడు. పేద కుటుంబంలో జన్మించి ఎన్నో షార్ట్ ఫిల్మ్ లలో పలు రకాలుగా యాక్టింగ్ చేస్తూ ఒక ఫర్నిచర్ దుకాణం నడుపుతూ జీవనం సాగించేవాడు. తనదైన శైలిలో విభిన్న పాత్రలతో నేడు బుల్లితెర సీరియల్స్ లలో బిజీబిజీగా ఉన్నాడు. అంతేకాకుండా చిన్నప్పటి నుంచి తల్లి ప్రమీల అన్నలు రాజు , అర్జున్ ల సహకారం ప్రోత్సాహంతో తన కళను సాకారం చేసుకున్న అని గర్వంగ చెప్పాడు. నేను ఈ పొజిషన్లో ఉన్న అంటె దానికి కారణం నా ఫ్యామిలీ అని తెలిపారు. త్వరలో ఆయన నటించిన సీరియల్ రంగులరాట్నం దాదాపుగా 10 ఎపిసోడ్స్ లలో పాల్గొన్నాడని తెలిపారు. రానున్న రోజుల్లో మరో మూడు సీరియల్స్ కు ఎంపిక అయ్యాడు. లక్ష్మి నివాసం
, ఝాన్సీ , గోమాత వంటి సీరియల్స్ లలో పాల్గొంటున్నట్లు సమాచారం. పర్వతం సాయి మాట్లాడుతూ రానున్న రోజుల్లో దాదాపుగా ఒక్కొక సీరియల్ లలో 10 ఎపిసోడ్స్ ఒప్పుకున్నట్లు తెలిపారు. అదే విధంగా సీరియల్ షూట్స్ లేనపుడు సినిమాల్లో నటించడానికి సిద్ధ పడ్డాను అని చెప్పుకోవాడు. ఆల్రెడీ సినిమాల్లో స్వయంభు, పెద్ది , ఫౌజి లాంటి చిత్రాల్లో నటిస్తున్నా అని తెలిపారు. ఇటు బుల్లితెర , వెండితెరల్లో నటిస్తున్నాడని తెలియడంతో చింతనెక్కొండ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రేషన్‌కార్డులు ఉన్నవారికి రెండ్రోజులే గడువు..

**2020లో కార్డులు పొందిన వారి పిల్లలకు ఇప్పుడు పదేళ్లు ఉంటాయి కాబట్టి వారంతా ఆధార్ బయోమెట్రిక్ చేసుకోవాలి అని సూచిస్తునారు. కాబట్టి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కోరుతున్నారు అధికారులు.**

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. లేదంటే రేషన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఐదేళ్లలోపు పిల్లలు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు మినహాయింపు ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. గడువు మరోసారి పొడిగించే అవకాశం లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు ఉన్నవారికి ముఖ్యమైన గమనిక.. మరో రెండు రోజులే ఛాన్స్ ఉంది.. ఈ నెల 30తో గడువు ముగుస్తోందని ప్రభుత్వం గుర్తు చేస్తోంది.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.రేషన్ కార్డు ఉన్నవారిని ఎలక్ట్రానిక్ పద్ధతిలో గుర్తించడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడు తుందని.. రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి. దీని ద్వారా ప్రభుత్వ పథకాలను నిరంతరాయంగా పొందవచ్చంటున్నారు. ఈకేవైసీ చేయించుకోకపోతే రేషన్‌తో పాటూ ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాని.. అందుకే వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్నవారు ఈకేవైసీ చేసుకోవడానికి రేషన్ షాపులు, మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారి కార్యాలయాల్లో ఈ సదుపాయం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌కార్డుల్లో పేర్లు ఉన్న ఐదేళ్లలోపు పిల్లలు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఈకేవైసీ నుంచి మినహాయింపు ఉంది.. మిగిలినవారు కచ్చితంగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఈకేవైసీ చేయడానికి గడువు కేవలం రెండు రోజులు మాత్రమే ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించవచ్చు అంటున్నారు.

గతంలో చాలా మంది ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, వేరే ప్రాంతాల్లో చదువుకుంటున్నవాళ్లు, అలాగే పరీక్షల వల్ల ఈకేవైసీ చేసుకోలేక పోయారు. వాస్తవానికి మార్చి 31న గడువు ముగియగా.. ప్రజల ఇబ్బందుల్ని గమనించి ఆ గడువును ఈ నెల 30 వరకు పొడిగించింది. ఇటీవల చాలా మంది రేషన్ కార్డుదారులు చనిపోయారు.. వారి పేర్లను ఇంకా తొలగించలేదు. చాలా మంది చిరునామాలు కూడా మారిపోయాయి.. అందుకే ఈకేవైసీ తప్పనిసరి చేశారు. అడ్రస్ మారినప్పటికీ, రేషన్ ఎక్కడ తీసుకుంటున్నారో అక్కడే ఈకేవైసీ చేయించుకోవచ్చు అంటున్నారు అధికారులు.

పాస్ యంత్రాల్లో పెండింగ్ ఉంటే, సంబంధిత వ్యక్తిని పిలిచి ఇప్పటికే ఈ కేవైసీకి సంబంధించిన వేలిముద్రలు వేయిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేసేవారు, విదేశాల్లో చదువుకుంటున్న వారికి కూడా అవకాశం ఇచ్చారు. 2020లో కార్డులు పొందిన వారి పిల్లలకు ఇప్పుడు పదేళ్లు ఉంటాయి కాబట్టి వారంతా ఆధార్ బయోమెట్రిక్ చేసుకోవాలి అని సూచిస్తునారు. కాబట్టి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కోరుతున్నారు అధికారుల. మరో రెండు రోజులే గడువు ఉంది కాబట్టి ఈ ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని సూచిస్తున్నారు. మరోసారి ఈకేవైసీకి గడువు ఇవ్వరని.. ఈ రెండు రోజులే (ఏప్రిల్ 30 లోగా) ఛాన్స్ ఉంటుందని గుర్తు చేస్తున్నారు.

# రామాయణ, భారతాల్ని కించపరిచారా..?



ఆంధ్రప్రదేశ్: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో సోషల్ మీడియాలో దుమారం రేగింది. ఈ నేపథ్యంలో, టీడీపీ అధికార ప్రతినిధి గాయత్రి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ ట్విట్టర్ స్పేస్‌లో రామాయణ, మహాభారతాలపై ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ నెటిజన్లు ఆమెను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తన వ్యాఖ్యలను కొందరు కావాలనే వక్రీకరిం చారని గాయత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఇంతకూ ఏం జరిగింది అంటే.. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో.. దాని ప్రభావం సోషల్ మీడియాలోనూ కనిపిస్తోంది. భారతీయులు, పాకిస్థానీలు సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఒకరికొకరు తెలియకపోయినా.. సోషల్ మీడియాలో పోస్టులు, కామెంట్ల వార్ నడుపుతున్నారు. ఎక్స్ లాంటి ప్లాట్‌ఫామ్‌లలోనైతే స్పేస్‌లు పెట్టి మరీ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇలాంటి స్పేస్‌లో.. టీడీపీ అధికార ప్రతినిధి గాయత్రి చేసిన వ్యాఖ్యలపై తెలుగు నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రామాయణ, మహాభారతాలను కించపరిచిన గాయత్రిని అరెస్ట్ చేయాలని.. పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. హోస్ట్, కో హోస్టులు భారతీయుల గురించి, భారతదేశం గురించి అగౌరవపరిచేలా మాట్లాడుతుంటే.. దేశ అంతర్గత రాజకీయాల గురించి అంతర్జాతీయ ఫోరంలో మాట్లాడతావా..? అంటూ గాయత్రిని ప్రశ్నిస్తున్నారు. ట్విటర్ స్పేస్‌లో ఆమె మాట్లాడిన ఆడియో క్లిప్‌లను వైరల్ చేస్తున్నారు. హిందు వార్ అంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ గాయత్రి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేసినట్లు ఓ అడ్వొకేట్ ఎక్స్‌లో పోస్టు చేశారు. రామాయణ, మహాభారతాలపై విమర్శలు చేసినందుకు గానూ గాయత్రి క్షమాపణలు చెప్పాలని హిందూ ఐటీ సెల్ డిమాండ్ చేసింది.

# శరీరంపై 53 కత్తిపోట్లు.. పోటుకు రూ.2 లక్షలు..



ఒంగోలు: ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య రాష్ట్రంలో కలకలం రేపింది. ఆయన శరీరంపై 53 కత్తిపోట్లు ఉండటం సంచలనంగా మారింది. ఒక్కో కత్తిపోటుకు రెండు లక్షల రూపాయల ఒప్పందం జరిగిందనే అనుమానాలు ఉన్నాయి. ఈ హత్యకు మూడు నెలల ముందు నుంచే పథకం రచించారని పోలీసులు భావిసున్నారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. మరోవైపు హత్యలో కీలకంగా ఉన్నారని అనుమానపడుతున్న వ్యక్తి కోసం హైదరాబాద్, విశాఖలో పోలీసులు గాలిస్తున్నారు.

ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ అయిన వీరయ్య చౌదరిని ఆయన ఆఫీసులోనే దుండగులు దారుణంగా హత్య చేశారు. ముసుగులు వేసుకుని వచ్చిన దుండగులు.. వీరయ్య చౌదరిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వీరయ్య చౌదరి ఆస్పత్రికి తరలించేలోపు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కాగా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం వీరయ్య చౌదరి హత్యపై స్పందించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు వెళ్లిన చంద్రబాబు.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ క్రమంలోనే వీరయ్య చౌదరి శరీరంపై 53 కత్తిపోట్లు ఉన్నాయంటూ చంద్రబాబు సంచలన విషయాలు బయటపెట్టారు. శరీరంపై 53 కత్తిపోట్లు అంటే ఎంత క్రూరులో అర్థం చేసుకోవాలంటూ చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే వీరయ్య చౌదరి హత్య కేసు విషయంలో మరో కీలక అప్ డేట్ వచ్చింది. వీరయ్య చౌదరి శరీరంపై 53 కత్తిపోట్లు ఉండగా.. కత్తి పోటుకు రూ. 2 లక్షల చొప్పున ఒప్పందం జరిగినట్లు తెలిసింది. దీని కారణంగా దుండగులు అత్యంత దారుణంగా వీరయ్య చౌదరిపై దాడికి తెగబడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరయ్య చౌదరి హత్య కోసం మూడు నెలల ముందే ప్లాన్ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు రెండు వారాల ముందు ఒంగోలుకు చేరుకుని.. శివార్లలోని ఓ లాడ్జిలో మకాం వేసినట్లు భావిస్తున్నారు. ప్లాన్ ప్రకారం రెక్కీ నిర్వహించి వీరయ్య చౌదరిని హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. వీరయ్య చౌదరి హత్య కేసులో కీలకంగా ఉన్న నిందితుడి కోసం విశాఖపట్నం, హైదరాబాద్ ప్రాంతాలలో పోలీసులు గాలిస్తున్నారు.

ఇక వీరయ్య చౌదరి హత్య కేసులో స్థానిక వ్యక్తులే కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమ్మనబ్రోలుకు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. రేషన్ మాఫియా డాన్‌గా చెప్పుకునే ఓ వ్యక్తిని కూడా ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే వీరయ్య చౌదరి హత్యకు సూత్రధారిగా ఉన్న ఓ కీలకమైన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. హత్య సమయంలో అతను హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. దీంతో అతని కోసం విశాఖపట్నం, హైదరాబాద్‌లలో పోలీసులు గాలిస్తున్నారు. అలాగే వీరయ్య చౌదరి హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు భావిస్తున్న ఓ యువకుడి కోసం కూడా పోలీసుల వేట సాగుతోంది.

# కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు..



తిరుపతి: తిరుపతి జిల్లా పాకాల మండలంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. పాకాల మండలం తోటపల్లిలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై ఈ ప్రమాద ఘటన చోటుచేసుకుంది. అయితే కారు అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెప్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. తిరుపతి జిల్లా పాకాల మండలంలోని తోటపల్లి వద్ద కారు కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటన లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపైన ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న కారు.. అదుపు తప్పి ముందు వెళ్తున్న కంటైనర్ ఢీకొని, దాని కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులోని ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. బాధితులు అందరూ తమిళనాడులోని కృష్ణగిరి ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

**వరుస చోరీలు.. బెంబేలెత్తిపోయిన ఊరి జనం..**

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని సంక్రాంతి పల్లెలో శనివారం వరుస చోరీలు జరిగాయి. శనివారం అర్ధరాత్రి వరుసగా ఐదిళ్లలో దొంగలు పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంక్రాంతిపల్లెకు చెందిన ఓమేష్, అతడి కుటుంబం శనివారం రాత్రి ఇంటికి తాళం వేసి మిద్దెపై నిద్రపోతున్నారు. ఈ సమయంలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువాను ఇంటికి దూరంగా తీసుకెళ్లిన దొంగలు.. బీరువా పగలగొట్టి అందులోని 50 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేశారు.

ఆ తర్వాత ఆ పక్కనే ఉన్న రాము అనే వ్యక్తి ఇంట్లోకి దొంగలు ప్రవేశించారు. ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాను దూరంగా తీసుకెళ్లి.. అందులో ని 23 గ్రాముల బంగారు నగలను చోరీ చేశారు. ఆ తర్వాత సంక్రాంతిపల్లె ఎస్సీ కాలనీలోకి చొరబడ్డారు. ఎస్సీ కాలనీలోని మూడు ఇళ్లకు తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు. వీరి ఇళ్ల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితవారి ఇంట్లో విలువైన వస్తువులు దొరక్కపోవడంతో వట్టి చేతులతో వెనుదిరిగారు. ఉదయాన్నే చోరీలు జరిగిన విషయాన్ని గుర్తించిన ఇళ్ల యజమానులు... పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వేలిముద్ర నిపుణుల సాయంతో ఆధారాలు సేకరించారు. దొంగలను కనిపెట్టే పనిలో పడ్డారు.

# ఒక్కొక్కరికి రూ.30 లక్షలు ఇవ్వండి..
# హైకోర్టు కీలక ఆదేశాలు...

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. పారిశుధ్య కార్మికుల మరణాలపై స్పందిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలిచింది. 1993 నుండి ఇప్పటి వరకు మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ చనిపోయిన కార్మికుల వివరాలు సేకరించాలని ఆదేశించింది. అంతేకాదు, వారి కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది.. రాష్ట్రంలో పారిశుధ్య కార్మికుల మరణాలపై స్పందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలిచింది. 1993 నుంచి ఇప్పటి వరకు మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ ఎంతమంది కార్మికులు చనిపోయారో వివరాలు సేకరించాలని ఆదేశించింది. ఈ మేరకు మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాలని.. విజయవాడలో డ్రైనేజీలు శుభ్రం చేస్తూ కార్మికులు చనిపోతున్నారని ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఆదేశాలు జారీ చేసింది.

విజయవాడ నగరపాలక సంస్థలో కార్మికుల చేతులతో మురుగు శుభ్రం చేయిస్తున్నారని రిటైర్డ్ ఉద్యోగి దాలయ్య కోర్టును ఆశ్రయించారు. 'మాన్యువల్ స్కావెంజర్ల నియామక నిషేధం, పునరావాస చట్టం-2013 నిబంధనలకు విరుద్ధంగా విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మాన్యువల్ స్కావెంజింగ్ అనుసరిస్తున్నారని' పేర్కొన్నారు. వెంటనే దీనిపై స్పందించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం విచారణ చేసింది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది.. రాష్ట్రవ్యాప్తంగా మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ చనిపోయిన కార్మికుల వివరాలు సేకరించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఆదేశించింది. కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే సంఘాలను కూడా సంప్రదించాలని సూచించింది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 2023 జులై 15న మ్యాన్‌హోల్‌లో మురుగు తీస్తూ విషవాయువు పీల్చి చనిపోయిన మేడ మాణిక్యాలరావు కుటుంబానికి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే రూ.10 లక్షలు ఇచ్చారు కాబట్టి.. మిగిలిన రూ.20 లక్షలు ఆయన భార్యకు ఇవ్వాలి. అంతేకాదు ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని.. వారి పిల్లలకు మంచి చదువు చెప్పించాలని ఆదేశించింది.. కార్మికులకు నైపుణ్య శిక్షణ కూడా ఇవ్వాలని సూచించింది. ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి చేయాలని సీఎస్‌ను హైకోర్టు ఆదేశించింది.

ఇలా పరిహారం విజయవాడకు చెందిన మాణిక్యాలరావుకే పరిమితం కాకూడదని.. ఇలాంటి పరిస్థితుల్లో చనిపోయిన కార్మికులందరికీ వర్తింప జేయాలని కోర్టు తెలిపింది. అందుకే 1993 నుంచి ఇప్పటివరకు మ్యాన్ హోల్స్‌ను శుభ్రం చేస్తూ ఎంతమంది కార్మికులు చనిపోయారో వివరాలు సేకరించాలని ఆదేశించింది. అంతేకాదు 'చనిపోయిన కార్మికులకు బాధ్యులైన అధికారులను గుర్తించి నమోదు చేయాలి.. ప్రమోషన్ అర్హత కోల్పోయేలా చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్‌ను గుర్తించి, వారి నుంచే పరిహారం వసూలు చేయాలి' అని ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను జులై 16కు వాయిదా వేసింది.

# ఆ రైల్వేస్టేషన్‌కు మహర్దశ..
# కేంద్రం స్పెషల్ ఫోకస్..



రాయనపాడు: కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్ర దేశ్‌లో రైల్వేస్టేషన్‌ల రూపురేఖలు మారిపో తున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఏపీలోని పలు రైల్వేస్టేషన్లను కేంద్రం అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసి ందే. ఈ క్రమంలోనే విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రాయనపాడు రైల్వేస్టేషన్ కొత్త రూపు సంతరించుకు ంటోంది. ఆధునికీకరణ పనులతో రాయనపాడు శాటిలైట్ రైల్వేస్టేషన్ మెరిసిపోతోంది. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో రాయనపాడు రైల్వేస్టేషన్ ఉంది. విజయవాడ రైల్వేస్టేషన్‌కు రద్దీని నియంత్రించడానికి రాయనపాడు రైల్వేస్టేషన్‌ను రైల్వే శాఖ అభివృద్ధి చేస్తోంది. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన అమరావతి పర్యటనకు రానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మే రెండో తేదీ రాయనపాడు రైల్వేస్టేషన్‌లో మొదటి దశ ఆధునికీకరణ, అభివృద్ధి పనులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారని సమాచారం.రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి అయితే ప్రయాణికులు సులభంగా అమరావతిని చేరుకునే అవకాశం ఉంది. విజయవాడ వెస్ట్ బైపాస్ నుంచి వెంకటాపాలెం సహా ఇతర రాజధాని గ్రామాలకు సులభంగా చేరుకునేందుకు వీలవుతుంది.

రాయనపాడు రైల్వేస్టేషన్‌లో మెరుగైన భద్రత కల్పించేలా, ప్రయాణికుల కోసం ఆధునిక సౌకర్యాలు కల్పించారు. మరో వైపు రూ.12.13 కోట్ల వ్యయంతో రాయనపాడు శాటిలైట్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాయనపాడు రైల్వేస్టేషన్ పెండింగ్ పనులను ఈ ఏడాది ఆఖరిలోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు రాయనపాడు రైల్వేస్టేషన్‌లో మొత్తం 3 ప్లాట్ ఫామ్‌లు ఉన్నాయి. విజయవాడ జంక్షన్‌కు రాయనపాడు రైల్వే స్టేషన్ కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా నిత్య 20 రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే సికింద్రాబాద్, నాగ్‌పూర్ నుంచి భువనేశ్వర్, విశాఖపట్నం, కలకత్తా వెళ్లే రైళ్లు రాయనపాడు రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే విజయవాడ రైల్వేస్టేషన్ మీద ప్రయాణికుల రద్దీ ఒత్తిడి తగ్గించేందుకు రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు.

# వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌తో లేఅవుట్ల అనుమతులు..

ఆంధ్రప్రదేశ్: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. అనుమతులు లేని 870 పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దీని ద్వారా ఈ లేఅవుట్లో ప్లాట్లు కొనుగోలు చేసిన 85 వేల కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. పాత లేఅవుట్లకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు మంజూరు చేయనున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతులు లేని పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం ద్వారా వివిధ పట్టణాభివృద్ధి సంస్థల నుంచి 15 నుంచి 20 ఏళ్ల క్రితం అనుమతులు తీసుకుని, గడువులోగా పనులు పూర్తిచేయని 870 లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేయనున్నారు. ఇందులో అమరావతి పరిధిలోనే ఎక్కువ లేఅవుట్లు ఉన్నాయి. సీఆర్డీఏ పరిధిలో 624 లేఅవుట్లు, వీఎంఆర్డీఏ పరిధిలో 182 లేఅవుట్లు ఉన్నాయి.

అలాగే కర్నూలు, తిరుపతి, శ్రీకాకుళం, పుట్టపర్తి వంటి చోట్ల మిగతా లేఅవుట్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో ఈ లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన సుమారుగా 85 వేల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ఇంటి నిర్మాణం కోసం గతంలో స్థలాలు కొనుగోలు చేసినప్పటికీ.. లేఅవుట్లకు పర్మిషన్లు లేకపోవటంతో అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అలాంటి వారికి ప్రయోజనం కలగనుంది.



లేఅవుట్ల అభివృద్ధి కోసం అనుమతులు తీసుకున్న తర్వాత.. మూడేళ్లలోగా నిర్దేశించిన పనులు పూర్తి చేయాలి. లేఅవుట్లలో రోడ్డు, కాలువల నిర్మాణంతో పాటుగా లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ సదుపాయాలన్నీ కల్పించిన తర్వాతే.. మార్ట్‌గేజ్ పెట్టిన ప్లాట్లను పట్టణాభివృద్ధి సంస్థలు విడుదల చేస్తాయి. అయితే ఏపీలో 870 లేఅవుట్లకు పర్మిషన్లు తీసుకున్నా కూడా.. గడువులోగా పనులు పూర్తి చేయలేదు. ఈ 870 లేఅవుట్లలో 85 వేల వరకూ ప్లాట్లు ఉన్నాయి. అయితే పనులు పూర్తి చేయకపోవటంతో మూడేళ్ల తర్వాత ఈ లేఅవుట్ల పర్మిషన్లు రద్దు అయ్యాయి. అయితే మరోసారి ఫీజులు కట్టి పర్మిన్లు పునరుద్ధరించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. భారీగా ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు సైతం చెల్లించాల్సి ఉండటంతో వ్యాపారులు ముందుకురాలేదు. దీంతో ఈ లేఅవుట్లలోని 85 వేల ప్లాట్లను కొన్న కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యా.యి.

అనుమతిలేని ప్లాట్లలో ఇళ్లు కట్టుకోవడానికి అధికారులు అనుమతించలేదు. అలాగే బ్యాంకుల్లో రుణం తీసుకోవటానికి ఎల్‌పీ నంబర్ లేకపోవటంతో.. బ్యాంకు అధికారులు ఒప్పుకోలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు పునరుద్ధరించుకునే అవకాశం కల్పించింది. అలాగే డెవలప్‌మెంట్ ఛార్జీలను సైతం మినహాయించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ అధికారులు సూచిస్తున్నారు.

# ఢిల్లీలో నందమూరి బాలకృష్ణ సెలబ్రేషన్స్..

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈరోజు పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డులను అందజేయనున్నారు. టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్ కు ఎంపికైన సంగతి తెలిసిందే. దీని కోసం బాలయ్య ఇప్పటికే తన ఫ్యామిలీతో కలిసి ఢిల్లీకి చేరుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

నటసింహం నందమూరి బాలకృష్ణ.. 'పద్మభూషణ్ బాలకృష్ణ' అయ్యారు. భారతదేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మభూషణ్ పురస్కారాన్ని ఈరోజు సోమవారం(ఏప్రిల్ 28) ఆయనకు ప్రధానంగా చేయనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బాలయ్య ప్రతిష్టాత్మక అవార్డును అందుకోనున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఒకరైన బాలకృష్ణ.. గత 50 ఏళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సేవలు అందిస్తు న్నారు. సినీరంగంతో పాటుగా రాజకీయ రంగం, సామాజిక సేవలలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తుగా 'పద్మభూషణ్' పురస్కార గౌరవం లభించింది. ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. వారందరినీ ఇవాళ అవార్డులతో సత్కరించనున్నారు. నిన్న ఆదివారం కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులతో కలిసి బాలయ్య సెలబ్రేషన్స్ చేసుకున్నారు. సతీమణి వసుంధర, తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ, కూతురు తేజస్విని, అల్లుడు భరత్‌లతో పాటుగా కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బాలకృష్ణతో కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బాలకృష్ణ ఇవాళ పద్మభూషణ్ అందుకుంటున్న తరుణంలో సినీ రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# త్వరలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో
# బీమా సవరణ బిల్లు

భారత బీమా రంగంలో కొత్త కొత్త మార్పులు రానున్నాయి. అవును రాబోయే రోజుల్లో మరిన్ని ప్రైవేటు పెట్టుబడులు రానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచే ప్రతిపాదనతో ఉన్నారు. అందుకు సంబంధించిన బీమా సవరణ బిల్లు త్వరలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ముసాయిదా సిద్ధంగా ఉంది. త్వరలో కేబినెట్ ఆమోదానికి పంపనున్నారు. ఆ తర్వాత బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ప్రక్రియ మొదలవుతుంది.




### ఈ మార్పుల వెనుక ఉద్దేశం ఏంటి

బీమా రంగాన్ని మరింత బలోపేతం చేయడం, గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించడం, వ్యాపార అవకాశాలు విస్తరించడం ప్రధాన లక్ష్యం. ఇకపోతే, వినియోగదారులకు కూడా మరిన్ని ఆఫర్లు ఉంటాయి. ప్రైవేటు పెట్టుబడులు పెరిగితే, ఇంకొన్ని కొత్త కంపెనీలు మార్కెట్లోకి వస్తాయి. తద్వారా వినియోగదారులు మెరుగైన సేవలను పొందడంతోపాటు ఆఫర్లు పొందే ఛాన్సుంది.

### బడ్జెట్ నుంచి మొదలైన మార్పు

2024 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఈ ప్రతిపాదన ఇప్పుడు కార్యరూపం దాల్చబోతోంది. ఇది ఆర్థిక రంగాన్ని ఆధునీకరించే విస్తృత సంస్కరణల భాగంగా తీసుకొస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 74 శాతం FDI పరిమితిని పూర్తిగా తొలగించి, విదేశీ కంపెనీలు భారత బీమా కంపెనీలలో 100 శాతం వాటాను స్వాధీనం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

### బీమా చట్టానికి కీలక సవరణలు

ఈ బిల్లు ద్వారా కేవలం FDIని పెంచడం మాత్రమే కాదు, ఇతర కీలక మార్పులు కూడా వస్తున్నాయి

చెల్లించిన మూలధన అవసరాలు తగ్గింపు

మిశ్రమ లైసెన్సులు అనుమతించడం

ఏజెంట్లకు బహుళ సంస్థల ఉత్పత్తులు విక్రయించే స్వేచ్ఛ

ప్రత్యేక ఏజెంటు మోడల్ నుంచి బయటకు రావడం

ఇవన్నీ బీమా రంగంలో పోటీని పెంచి, వినియోగదారులకు కొత్త అవకాశాలను అందించనున్నాయి

### మూడు ప్రధాన చట్టాల్లో సవరణలు

బీమా చట్టం - 1938

LIC చట్టం - 1956

IRDAI చట్టం - 1999

LIC బోర్డుకు మరింత స్వయం ప్రతిపత్తి ఇచ్చేలా LIC చట్టాన్ని కూడా సవరించనున్నారు. ఈ మార్పులు LIC వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఉంటాయి.

### పాలసీదారుల ప్రయోజనాలపై దృష్టి

ఈ ప్రతిపాదిత మార్పులు కేవలం పెట్టుబడులకు సంబంధించి కాకుండా, పాలసీదారుల భద్రత, సేవల నాణ్యత వంటి అంశాలపై దృష్టి పెడతాయి. ఎటూ చూసినా, బీమా మార్కెట్లో పోటీ పెరగడం వల్ల వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు, తక్కువ ప్రీమియం, వేగవంతమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ వంటి ప్రయోజనాలు వచ్చే ఛాన్సుంటుంది.

### కీలక మార్పులు

ప్రస్తుతం దేశంలో: 25 జీవిత బీమా సంస్థలు, 34 జనరల్ బీమా సంస్థలు ఉన్నాయి. వీటితో పాటు కొత్త కంపెనీలు మార్కెట్‌లోకి రావడం ద్వారా మౌలిక సదుపాయాల పెరుగుతాయి. దీంతోపాటు సాంకేతికత ఆధారిత సేవలు అందుబాటులోకి రావడం ద్వారా రాష్ట్రాల, గ్రామీణ ప్రాంతాల వరకు బీమా సేవలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

# కృత్రిమ మేధతో నైపుణ్యాలకు కొత్త రూపు

## మరిన్ని ఉద్యోగాలకు వీలు: టీసీఎస్ హెడ్



దిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ)తో కొత్త టెక్నాలజీలు పుట్టుకొస్తాయని, తద్వారా పని స్వభావంలో మార్పులు వస్తాయని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏఐ గ్లోబల్ హెడ్ అశోక్ క్రిష్ తెలిపారు. నైపుణ్యాల అభివృద్ధికి చోదకంగా ఏఐను పరిగణించాలని, ఉద్యోగాలకు ముప్పుగా చూడరాదని అన్నారు. కంపెనీల్లో చాలా మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ఏఐను ఒక ఐటీ ప్రాజెక్టుగా చూడటం లేదని, బోర్డు స్థాయి ప్రాధాన్యంగా మారిందని తెలిపారు. ఏఐ అనేది కేవలం ఒక సాంకేతిక మార్పు కాదని, ఉద్యోగులు పనిచేసే తీరును మార్చే ఒక సాంస్కృతిక మార్పు అని వివరించారు. గత మూడు దశాబ్దాల్లో మెయిన్‌ఫ్రేమ్స్ నుంచి ఇంటర్నెట్ వరకు.. ఆ తర్వాత ఇ-కామర్స్, డిజిటల్, క్లౌడ్ వంటి సాంకేతిక పరమైన మార్పులు వచ్చాయని.. భారీ మార్పులు చోటుచేసుకున్న ప్రతిసారీ, భవిష్యత్‌పై ఉద్యోగులకు కొత్త భయాలు రావడం సహజమేనన్నారు. ఏఐ భవిష్యత్తు విప్లవమని, తద్వారా మరిన్ని టెక్నాలజీలు వస్తాయని, ప్రక్రియలు సులభతరం అవుతాయని అశోక్ క్రిష్ పేర్కొన్నారు. ఈ సాంకేతికత వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు వదిలేసి, నైపుణ్యాలు పెంచుకుని ముందుకు సాగేందుకు ప్రయత్నించాలని ఉద్బోధించారు. 'ప్రస్తుతం ఒక ప్రాజెక్టులో 100 మంది పనిచేస్తుంటే, ఏఐ వల్ల 50 మంది సరిపోవచ్చు. అయితే మరిన్ని కొత్త ప్రాజెక్టులు/సేవలకు అవకాశం ఉంటుందన్నది గమనించాలి' అని వివరించారు. గత దశాబ్దిలోనే/మానవ చరిత్రలోనే అతిపెద్ద సాంకేతిక విప్లవంగా ఏఐని చూడొచ్చనీ పేర్కొన్నారు. హ్యూమనాయిడ్ రోబోటిక్స్ కంపెనీలు, సమాజంలో పెనుమార్పులకు కారణమవుతాయని తెలిపారు.

# సౌర ఫలకాల తయారీ ప్రారంభించిన రిలయన్స్

దిల్లీ: ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) సౌర ఫలకాల (ఫోటోవోల్టాయిక్ మాడ్యూళ్ల) తయారీని ప్రారంభించింది. బ్యాటరీ నిల్వ ఉత్పత్తి సౌకర్యాలను నిర్మించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు సంస్థ తెలిపింది. 2035 నాటికి నికర శూన్య ఉద్గారాల స్థితిని చేరుకునే లక్ష్యంలో భాగంగా, పునరుత్పాదక ఇంధనం, నిల్వ, హైడ్రోజన్ ఉత్పత్తి కోసం 2021లో 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.85,000 కోట్ల) ప్రణాళికను రిలయన్స్ ప్రకటించిన సంగతి విదితమే. ఇందులో భాగంగా సౌర పీవీ మాడ్యూళ్ల తొలి లైన్ ఏర్పాటు చేయడం పూర్తయిందని రిలయన్స్ తెలిపింది. వీటి ఉత్పత్తిలో ఉన్న అదానీ గ్రూప్, టాటా, వారీ ఎనర్జీ, విక్రమ్ సోలార్ వంటి సంస్థల జాబితాలో చేరింది.

చైనా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయ తయారీ సామర్థ్యాలను పెంచే ఉద్దేశంతో 2026 జూన్ నుంచి అన్ని స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులు దేశీయంగా ఉత్పత్తి చేసిన సెల్స్‌ను సౌర పీవీ మాడ్యూళ్లలో వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. 2030 నాటికి 500 గిగావాట్ల (జీడబ్ల్యూ) పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించడంలో దేశీయ సోలార్ ప్యానెళ్ల తయారీ సహాయపడనుంది.

### ప్రపంచంలోనే దిగ్గజ ఎనర్జీ, మెటీరియల్స్ కంపెనీ

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో 5,000 ఎకరాల స్థలంలో రిలయన్స్ 'గిగా ఫ్యాక్టరీ'లను నిర్మిస్తోంది. సౌర ఫలకాలు, బ్యాటరీలు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్, ఫ్యూయెల్ సెల్స్ ఉత్పత్తి చేస్తోంది. సౌర ఫలకాలు సూర్యరశ్మిని గ్రహించి, ఫోటో వోల్టాయిక్ ప్రభావంతో విద్యుత్తుగా మారుస్తాయి. ప్రస్తుతం ఏడాదికి 10




గిగావాట్ల సామర్థ్యం ఉందని, వీలైనంత త్వరగా 20 గిగావాట్లకు చేరుకుంటామని రిలయన్స్ ముఖ్య ఆర్థిక అధికారి వి.శ్రీకాంత్ వెంకటాచారి మదుపర్ల సమావేశంలో పేర్కొన్నారు. 30 గిగావాట్ అవర్ బ్యాటరీ తయారీపైనా కంపెనీ దృష్టి సారించిందని తెలిపారు. 20 గిగావాట్ అవర్ సామర్థ్యాన్ని మాడ్యులర్ పద్ధతిలో విస్తరిస్తామని వెల్లడించారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో 150 బిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి భూమి, పంపిణీ వ్యవస్థ కోసం కంపెనీ చూస్తోందని వివరించారు.

గుజరాత్‌లోని కాండ్లాలో హరిత హైడ్రోజన్-రసాయనాల కాంప్లెక్స్‌ను రిలయన్స్ నిర్మిస్తోంది. ఇది మల్టీ జీడబ్ల్యూ ఎలక్ట్రోలైజర్ తయారీకి ఊతమిస్తుంది. ఈ ఏడాది ఆఖరుకల్లా 55 ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను కూడా కంపెనీ నిర్మించనుంది. కంపెనీకి ప్రస్తుతం 10 ఆపరేషనల్ ప్లాంట్లు ఉన్నాయి. ఇవన్నీ రిలయన్స్‌ను ప్రపంచంలోనే దిగ్గజ 'ఎనర్జీ అండ్ మెటీరియల్స్ కంపెనీ'గా మార్చడంలో సహాయపడతాయని కంపెనీ వివరించింది.

# అమెరికా టారిఫ్ వార్తలనూ గమనించాలి

### పాకిస్థాన్ పరిణామాలపై అప్రమత్తత

### ఎఫ్ఎంసీజీ షేర్లకు నష్టాలు




స్టాక్ మార్కెట్ దిశపై విశ్లేషకులు ఎటూ తేల్చలేకున్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైతే.. మార్కెట్లలో ఒడుదొడుకులు తప్పవని పేర్కొంటున్నారు. గతవారం చివరి 2 రోజులు నష్టపోయిన సూచీలు ఈవారం కొంతమేర లాభ పడొచ్చని మరికొందరు విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా చూస్తే.. నిఫ్టీ-50 సూచీ 23,800-23,500 స్థాయిలో దిద్దుబలాటుకు గురికావచ్చని.. లాంగ్ పొజిషన్లు జత చేసుకునేందుకు ఇది సమయమలని అంటున్నారు. సమీప కాలంలో 25,500 పాయింట్లకు సూచీ వెళ్లొచ్చనీ పేర్కొంటున్నారు. మన మార్కెట్లలో ఈనెల 21-25 తేదీల్లోనే విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు రూ.17,425 కోట్ల పెట్టుబడులు పెట్టారు. అయితే ఈనెల మొత్తంమీద చూస్తే, వీరి నికర ఉపసంహరణలు రూ.5,678 కోట్లుగా ఉన్నాయి.మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా గురువారం (మే 1న) సెలవు కావడంతో, ఈవారం ట్రేడింగ్ 4 రోజులే జరగనుంది. వివిధ రంగాలపై విశ్లేషకుల అంచనాలివీ..

నిఫ్టీ బ్యాంక్ ఒక శ్రేణిలో కదలాడొచ్చు. స్వల్పకాలానికి 55,000 పాయింట్ల స్థాయి కీలకం.

ఫలితాలపై మదుపర్లు దృష్టి సారిస్తున్నందున ఔషధ షేర్లు స్తబ్దుగా చలించొచ్చు.

జియో మాతృసంస్థ రిలయన్స్ ఫలితాల ప్రభావం టెలికాం షేర్లపై కనిపించొచ్చు. మే 13న ఫలితాలు ప్రకటించనున్న ఎయిర్‌టెల్ సాంకేతికంగా సానుకూలంగా ఉంది. లోహ రంగానికి వస్తే దేశీయంగా ఉక్కు వినియోగ వృద్ధి అంచనాలు మెరుగుపడితే, సంబంధిత షేర్లు పెరగొచ్చు. జిందాల్ స్టీల్(బుధ), జిందాల్ సా(శుక్ర) ఫలితాలను గమనించాలి. హిందాల్కో, టాటా స్టీల్, జిందాల్ స్టెయిన్‌లెస్, నాల్కో షేర్లపై 'కొనుగోలు' రేటింగ్‌ను ఓ బ్రోకరేజీ ఇస్తోంది. ఆయా కంపెనీల ఫలితాల నుంచి చమురు షేర్లకు సంకేతాలు అందొచ్చు. అంతర్జాతీయ మార్కెట్ల కదలికలు, చమురు ధరలూ ప్రభావం చూపుతాయి. ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీల షేర్లు నష్టపోవచ్చు. గిరాకీ పుంజుకోవడంపై అగ్రశ్రేణి కంపెనీల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేయడం ఇందుకు నేపథ్యం. ఫలితాలను బట్టి వాహన షేర్లు కదలాడొచ్చు. మారుతీ సుజుకీ యాజమాన్యం వ్యాఖ్యల నుంచి సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు. చాలా వరకు కంపెనీలు వాహన ధరలను పెంచినా మార్జిన్లపై ఒత్తిడి తప్పకపోవచ్చు. టీవీఎస్ మోటార్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ ఈ వారమే ఫలితాలను వెల్లడించనున్నాయి. సిమెంటు కంపెనీల షేర్లు స్వల్పకాలంలో కాస్త పెరగొచ్చు. అయితే విలువలు ఇంకా అధికంగానే ఉన్నందున లాభాలు పరిమితంగానే ఉండొచ్చు. అల్ట్రాటెక్ సిమెంట్, అంబుజా సిమెంట్ సోమ, మంగళ వారాల్లో ఫలితాలు ప్రకటించనున్నాయి.




# మే 1 నుంచి ఫ్లిప్‌కార్ట్ మెగా సేల్..

## కస్టమర్లకు జాక్‌పాట్.. ఈ వస్తువులపై 50% తగ్గింపు

ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ త్వరలో మెగా సేల్ మొదలుపెట్టనుంది. కోట్లాది మంది కస్టమర్ల కోసం SASA LELE సేల్‌ను తీసుకురాబోతోంది. ఈ సేల్ మే 2, 2025 నుంచి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో ప్రారంభమవుతుంది.ఈ సమయంలో మీకు ఇష్టమైన స్మార్ట్‌ఫోన్‌ల నుంచి పెద్ద పెద్ద గృహోపకరణాల వరకు అన్నీ సరసమైన ధరకు కొనుగోలు చేయవచ్చు. మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులైతే ఒక రోజు ముందుగానే అంటే మే 1, 2025 నుంచి SASA LELE సేల్‌ను సద్వినియోగం చేసుకునే అవకాశం లభిస్తుంది.

### ఎస్‌బీఐతో కార్డుంటే బంపర్ ఆఫర్..

ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ దేశంలోని అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపింది. SBI క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపు చేసే కస్టమర్లు 10 శాతం వరకూ తగ్గింపును పొందుతారు. పూర్తి చెల్లింపు లేదా EMIలో కొనుగోలు చేసే వారికీ ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. దీనితో పాటు సేల్ ఆఫర్‌లో కస్టమర్లకు ఎక్స్ఛేంజ్ ఆఫర్, నో కాస్ట్ EMI ఆఫర్లు లభిస్తాయి. ఈ సేల్‌లో ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లకు 50 శాతం వరకు భారీ తగ్గింపులను ఉండబోతున్నాయి.




# ఆహార మార్కెట్‌లోకి పేరెంట్ పెట్ ఫుడ్

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అంకుర సంస్థ న్యూట్రిషన్ నెక్స్ట్.. పెంపుడు జంతువులకు వాటి వయసుకు తగిన పోషణ అందించేందుకు 'పేరెంట్' పేరిట ఆహారోత్పత్తులను ఆదివారం విడుదల చేసింది. ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సీఈఓ ప్రహర్ష చెరుకూరి మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల ఆహార మార్కెట్‌లో తమ ఉత్పత్తులు విప్లవాత్మక మార్పులు తెస్తాయని తెలిపారు. ప్రస్తుతం థాయిలాండ్‌లో ఈ ఉత్పత్తులు తయారవుతున్నాయని, అక్కడి నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలోని వర్గల్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సొంతంగా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. సుమారు రూ.84 కోట్ల పెట్టుబడితో, సంవత్సరానికి 40,000 టన్నుల పెంపుడు జంతువుల ఆహారోత్పత్తులను తయారు చేయాలనేది తమ లక్ష్యమన్నారు. సంస్థ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ మెంటార్ డాక్టర్ వెంకట ధర్మేంద్ర బొప్పన మాట్లాడుతూ పెంపుడు జంతువులకు తగిన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తుల ఎంపికలో చాలామంది ఇబ్బంది పడుతున్నారని, వారికి 'పేరెంట్' ఎంతో ఉపకరిస్తుందన్నారు. రెండేళ్ల పాటు అనేక పరిశోధనలు నిర్వహించి, ఈ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.



# ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలోకి డిక్సన్ టెక్నాలజీస్

న్యూఢిల్లీ: డిక్సన్ టెక్నాలజీస్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలోకి కూడా ప్రవేశిస్తోంది. అయితే తాము ప్రస్తుతం ఉత్పత్తి చేసే విడిభాగాలను తమ అవసరాలకే వినియోగిస్తామని, తదుపరి దశలో ఎగుమతులపై దృష్టి పెడతామని కంపెనీ సీఈఓ అతుల్ లాల్ తెలిపారు. తమ కంపెనీ భవిష్యత్ వృద్ధికి ఈ విడిభాగాల తయారీ మంచి అవకాశంగా నిలుస్తుందని చెప్పారు. తాము ఇప్పటికే డిస్‌ప్లే మాడ్యూల్స్‌పై ఒక ప్రాజెక్టును ప్రారంభించామని వెల్లడిస్తూ కెమెరా మాడ్యూల్స్, మెకానికల్ ఎంక్లోజర్స్, లిథియం అయాన్ బ్యాటరీలు వంటి విభిన్న రంగాల్లో గల అవకాశాలను మదింపు చేస్తున్నట్టు తెలిపారు.

# కర్నూలు అంటే కొండారెడ్డి బురుజే కాదు... గుండెవైద్యాలయం కూడా ...

# డా॥ చంద్రశేఖర్ వ్యక్తి కాదు శక్తి... విజయాలు కొత్తేమి కాదు...



Dr. Pulala Chandrasekhar
MD, DM., FACC, FIAE, FCSI
Vice-Chancellor
Dr. NTR University of Health Sciences, Vijayawada.

**వైద్య రంగంలో కర్నూలు ఖ్యాతి పెంచిన ఘనత ఆయనదే...**

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధిలో.. తనదైన శైలి "పరోపకారం ఇదం శరీరం అన్నారు పెద్దలు. పదుగురికి ఉపకరించని ఈ తనువెందుకు? పదుగురి శ్రేయస్సుకు పాటు పడని ఈ జన్మెందుకు ..? అని తన తండ్రి నిత్యం చెప్పేవాడు. వేలాది మందికి విద్యాదానం చేస్తున్న తన తండ్రి ద్వారా దాతృత్వ భావనను చిన్ననాటి నుంచే అలవర్చుకున్న డా. పి. చంద్రశేఖర్ ఎందరికో ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలిచారు. వైద్యరంగంలో అత్యుత్తమ సేవలు అందించి, వేలాది మంది గుండె హృద్రోగులకు ప్రాణదాతగా నిలిచిన వ్యక్తి కాదు శక్తి. సక్సెస్‌ఫుల్ డాక్టర్‌గా పేరుగాంచిన డా. చంద్రశేఖర్‌ను రాష్ట ప్రభుత్వం డా. ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమించింది. తెలుగు రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని అభివృద్ధి వైపు నిర్ణయాలు తీసుకునే ఏకైక ధీశాలి డా. చంద్ర శేఖర్ కు అరుదైన గౌరవం, గుర్తింపు దక్కిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సభ్యులు, కర్నూలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు.

వైద్య రంగంలో తన సుదీర్ఘ అనుభవంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న డా. పి. చంద్రశేఖర్ కు విజయాలు కొత్తేమి కాదు. అపజయాలు ఎదురైన సందర్భంలోనూ కుంగిపోలేదు, విజయాలలో పొంగిపోని స్థిత ప్రజ్ఞుడి'గా వ్యవహరిస్తూ.. సమయానుకూలంగా సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ.. అందరి మన్ననలు పొందాడు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి అభివృద్ధిలో తన ముద్ర వేసుకున్నాడు. ప్రజా వైద్యుడిగాక, పేదల డాక్టర్‌గా పేరుగాంచారు

**కర్నూలు (ప్రతినిధి), ఉదయం :**
కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన లక్ష్మణ్ దాస్ యాదవ్, సావిత్రమ్మ దంపతుల కుమారుడు డా. పి. చంద్ర శేఖర్. 1987 లో చిత్తూరు జిల్లా శ్రీ రంగరాజా పురం గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా చేరి.. అక్కడ మంచి పేరు సంపాదించారు. ఆ తరువాత ఎస్వీ ఎంసి , తిరుపతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఏడేళ్లు విధులు నిర్వర్తించారు. ఆ తరువాత కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్, సూపరింటెండెంట్, ఏడిఎంఈ, కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ గా విధులను విజయవంతంగా పూర్తి చేసిన ఆయన 2023లో పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం కార్డియాలజి విభాగంలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

**ఈ ధీరునికి ... ఏదైనా సాధ్యమే**
ఏదైనా సాధ్యమేపేద వాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలన్న కసితోనే వైద్యవృత్తిని ఎంచుకున్నారు. 1990లో ఆరోగ్యశ్రీ లేదు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్‌గా చేరినప్పటి నుంచి ప్రజలకు తన శక్తివంచన లేకుండా వైద్య సేవలు అందించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి గుండె వ్యాధులతో వచ్చే రోగులకు కార్పొరేట్ స్థాయిలో అందజేసి లక్షల మందికి ప్రాణదాతగా నిలిచారు. తన లక్ష్యం సాధించారు.

**రాష్ట గవర్నర్.. అభినందన..**
వైద్యరంగంలోని వివిధ శాస్త్రవేత్తలను భావితరాల వైద్య విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని. స్మరించుకోవాలన్న ఉద్దేశ్యంతో కర్నూలు సర్వజన ఆస్పత్రి, మెడికల్ కళాశాలలో దాదాపు 20 కి పైగా విగ్రహాలను ఆవిష్కరింపజేశారు. 2020లో రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ చేతుల మీదుగా డా. అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు. ఆ తరువాత డా. చంద్రశేఖర్‌ను రాష్ట్ర గవర్నర్ అభినందించారు.

**హాస్పిటల్‌లో విరబూసిన అభివృద్ధి ఫలాలు..**
1997లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు స్వీకరించిన నాటి నుంచి ఆస్పత్రిలో అభివృద్ధి పథం వైపు పరుగులు తీసింది. నిత్యం ఆస్పత్రి అభివృద్ధి వైపు ఆలోచించే డా. చంద్రశేఖర్ 2000వ సంవత్సరంలో ఐసీసీయూను మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు ఇప్పటికీ ఆ విభాగం సక్సెస్ ఫుల్‌గా నడుస్తోంది. అంతేకాక ఆ విభాగంలోనే క్యాథలిక్ యూనిట్ ఏర్పాటు చేసి.. రోగులకు యాంజియోగ్రామ్‌లు, యాంజియో ప్లాస్టిలు స్టంట్స్ వేశారు. అదేవిధంగా శిథిలమై మూలనపడిన కార్డియో థెరాసిక్ విభాగాన్ని పున: ప్రారంభించారు. ప్రస్తుతం అందులో గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

**అలుపెరగని.. ప్రయాణంలో విజయదుంధుబులు...**
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రెండేళ్లపాటు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన ఆయనవైద్య సేవతోపాటు ఆస్పత్రి అభివృద్ధి శరవేగంగా చేశారు. ఆరు జిల్లాల ప్రజలకు వైద్య సేవలు అందించే కర్నూలు జీజీహెచ్‌లో 350 కిలో వాట్ల విద్యుత్ జనరేటర్‌ను ఏర్పాటు చేయించారు. పాత భవనాలకు మరమ్మతు చేయించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు.

**అత్యాధునిక టెక్నాలజీతో ధన్వంతరి హాల్**
పరిపాలన విభాగానికి అవసరమైన సెమినార్ హాల్‌గా ఉపయోగపడుతున్న ధన్వంతరి హాల్‌ను అత్యాధునిక టెక్నాలిజీతో ఏర్పాటు చేశారు. అంతేకాక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను ఆధునికీకరించి చిరుద్యోగులు సైతం కార్పొరేట్ స్థాయిలో విధులు నిర్వర్తించేలా సెంట్రల్ ఏసీని అమర్చారు.

**గ్యాస్ట్రో ఎంట్రాలజి**
ప్రభుత్వ ఆస్పత్రిలోని గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగాన్ని ఐసీయూతో ఆధునికీకరించారు. అదేవిధంగా సెంట్రల్ ల్యాబ్‌ను అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేయించారు.







**కర్నూలు వైద్య కళాశాలలో ప్రిన్సిపల్‌గా తనశైలి ...**
కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. చంద్రశేఖర్ తనదైన శైలిలో అభివృద్ధి చేశారు. ఆయన హయంలో స్వర్ణయుగం వచ్చిందంటూ అప్పట్లో మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, విద్యార్థులు, ప్రజలు చెప్పుకున్నరోజులవి.కళాశాల -ఎలక్ట్రానిక్ పరికరాలతో అమర్చారు. మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌ను ఆధునికీకరించారు.

**భద్రత నిఘా..**
కళాశాల ఆవరణలో విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. కోవిడ్ సమయంలో వైద్యవిద్యార్థులందరికీ కోవిడ్ టెస్ట్‌లు చేయించిన ఘనత ఆయనకే దక్కింది.

**కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఘనుడు...**
ప్రజాప్రతినిధులు హెల్త్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసిన కీర్తి డా. చంద్రశేఖర్‌దే. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో.. ఎక్కడా లేనివిధంగా ప్రతి నెల వైద్యం, వ్యాధులు తదితర వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వర్తిస్తున్నారు.

**కర్నూలు హెల్త్ క్లబ్**
కర్నూలు హెల్త్ క్లబ్‌ను ఏర్పాటు చేసిన డా. చంద్రశేఖర్ .. అందులోనే జిమ్, యోగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం వరల్డ్ డాక్టర్స్ డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వర్తిస్తున్నారు.

**సేవలకు దక్కిన పురస్కారం..**
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, రాయచూరు, మహారాష్ట్ర నుంచి వచ్చే గుండె హృద్రోగులకు మెరుగైన..శరవేగంగా వైద్య చికిత్సలు చేసి ప్రాణదాతగా నిలిచిన కార్డియాలజిస్ట్ డా. చంద్రశేఖర్‌కు రెండు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి. 2023 జూలైలో నేషనల్ డాక్టర్స్ డే సెలబ్రేషన్‌లో భాగంగా హైదరాబాద్ హైటెక్స్‌లో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. అదేవిధంగా ఏపీసీఎస్ఐ ఆధ్వర్యంలో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు బహుకరించారు. రెండు లైఫ్ టైమ్ అవార్డులు అందుకున్న ఘనత ఆయనకే దక్కింది.

**డా. చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం..**
కరోనా ఫస్ట్ వేవ్‌లో ప్రజలకు అందించిన అత్యుత్తమ సేవలకుగాను కర్నూలు సర్వజన ఆస్పతిలోని కార్డియాలజి విభాగాధిపతి డా. చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆయనకు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్‌మెంట్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అందించింది. విపత్కర సమయంలో వైరస్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఎంతో ధైర్యంగా వైద్యం అందించారని సంస్థ ప్రతినిధులు కొనియాడిన విషయం తెలిసిందే.

**గోల్డ్‌మెడల్ కైవసం**
2019-20లో కోవిడ్ విజృంభిస్తున్న సమయంలో కర్నూలు రెడ్ క్రాస్ సొసైటీలో దాదాపు 1500 మందిని సభ్యులుగా చేర్పిన ఘనత ఆయనకే దక్కింది. ఆంధ్రప్రదేశ్‌లోనిమెడికల్ కళాశాలలో మొత్తం మీద ఇంత పెద్ద మొత్తంలో సభ్యులుగా చేర్పిన ఆస్పత్రి కార్డియాలజి విభాగాధిపతి డా. చంద్రశేఖర్‌కు గోల్డ్‌మెడల్ దక్కడం కర్నూలు ప్రజలకే గర్వకారణంగా నిలిచింది.

**సీఎంకు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు...**
కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించి. లక్షల మంది పేదల గుండెకు వైద్య చికిత్సలు చేసి.. సక్సెస్ డాక్టర్ గా ప్రజా వైద్యుడిగా గుర్తింపు పొందిన డా. చంద్రశేఖర్ కు రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చిందని చెప్పవచ్చు. విజయాలు ఆయనకు కొత్తేవి కాక పోయినా డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గా తనకు అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబునాయుడుకు, విద్యా, ఐటి శాఖమంత్రి లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. సత్య కుమార్ యాదవ్ కు ఈ సందర్భంగా డా. చంద్ర శేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆ సినిమాలోని కొన్ని సీన్స్‌లో నా యాక్టింగ్ నచ్చలేదు..: నాని

నాని, విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఎవడే సుబ్రమణ్యం'. నాగ్ అశ్విన్ దర్శకుడు. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లైన సందర్భంగా ఇటీవల టీమ్ రీయూనియన్ నిర్వహించింది. నటీనటుల, దర్శక-నిర్మాతలతో పాటు సినిమా కోసం వర్క్ చేసిన టీమ్ అందరూ కలిశారు. ఈ రీ యూనియన్‌ని ఉద్దేశించి నాని తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పదేళ్ల తర్వాత టీమ్ అందరినీ కలుసుకోవడం ఎమోషనల్‌గా అనిపించిందన్నారు.

"విజయ్, నేను, నాగ్ అశ్విన్ ఇప్పటికీ టచ్‌లోనే ఉన్నాం. వీలున్నప్పుడు మాట్లాడుకుంటాం. సినిమాలు విడుదలైనప్పుడు సందేశాలు పంపించుకుంటాం. పదేళ్ల తర్వాత టీమ్ అంతా ఒకేచోట కలవడం ఆనందంగా అనిపించింది. స్కూల్ రీయూనియన్‌లా అనిపించింది. మా సినిమా కోసం వర్క్ చేసిన వాళ్లు చాలా మంది పెద్దవాళ్లు అయ్యారు. రీ యూనియన్‌లో సినిమా ప్రదర్శించారు. అందులోని కొన్ని సీన్స్ చూసినప్పుడు నా యాక్టింగ్ బాలేదనిపించింది. ఇంకాస్త బెటర్‌గా చేస్తే బాగుండేదనే ఫీలింగ్ వచ్చింది" అని నాని చెప్పారు.



# ఆ సమయంలో జీవితపాఠం నేర్చుకున్నా

కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటి శ్రుతి హాసన్. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు.

"నేను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం.

విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను" అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే.





# 'డాకు మహారాజ్'.. ఆ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సారీ చెప్పింది

బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం 'డాకు మహారాజ్'. ఇందులో నటించి ప్రేక్షకులను అలరించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన పోస్టర్‌పై ఊర్వశీ రౌతేలా ఫొటో లేకపోవడం అప్పట్లో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ తమ టీమ్‌కు సారీ చెప్పిందన్నారు. "ఒరిజినల్ రిలీజ్ పోస్టర్‌లో ఉన్న నా ఫొటోని తొలగించి నెట్‌ఫ్లిక్స్ అదే పోస్టర్ షేర్ చేసింది. నెట్‌ఫ్లిక్స్ కావాలనే అలా చేసిందని అందరూ అనుకున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. నెట్‌ఫ్లిక్స్ కావాలని ఇలాంటి నిర్ణయం తీసుకోలేదు. అది ఉద్దేశపూర్వకంగా ఆ పోస్టర్ షేర్ చేయలేదు. అనుకోకుండా జరిగింది. ఆ ఓటీటీ సంస్థ తప్పు గ్రహించి.. మాకు సారీ చెప్పింది. ఆ తర్వాత నా ఫొటోలతో ఉన్న కొత్త పోస్టర్లను షేర్ చేసింది. కాకపోతే, తొలిసారి షేర్ చేసిన పోస్టర్‌లో నా ఫొటో లేకపోవడంపై అభిమానులు ఆగ్రహానికి గురయ్యారు" .

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,